విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 16 డిసెంబర్ 2023 8పేజీలు

దెబ్బతిన్న పంటలను పరిశీలించిన కేంద్ర బృందం

విశాలాంధ్ర - రామకుప్పం : సమాయానికి వర్షాలు కురవకపోవడం వల్ల తీవ్రంగా దెబ్బ తిన్న వేరుశనగ పంట ను కేంద్ర బృందం సభ్యులు పరిశీలించారు ఈ సందర్భంగా గురువారం మండల పరిధిలోని బందార్ల పల్లి పంచాయతీ మరియు గౌరివిమాకన పల్లి గ్రామాల లో రైతులకు అడిగి తెలుసుకున్నారు గౌరివిమాకన పల్లి గ్రామానికి చెందిన సరోజమ్మ అనే మహిళా రైతు తాను 64 సెంట్ల భూమిలో వేరుశనగ పంట సరైన సమయంలో వర్షాలు లేకపోవడంతో పూర్తిగా దెబ్బతిందని పంట సాగుకు సుమారు 30, వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని వేరుశనగ రైతులను ఆదుకోవాలని పరిశీలన బృందం సభ్యుల తో వాపోయారు పంట నష్టం తదితర అంశాలపై ప్రభుత్వానికి నివేదిక అందిస్తామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో డ్వామా పీడీ గంగాభవాని జిల్లా వ్యవసాయ శాఖాధికారి మురళి కృష్ణ ఉద్యానశాఖ అధికారి మధుసూదన్ రెడ్డి కుప్పం ఆర్డీఓ శ్రీనివాసులు మండల తహసీల్దార్ మురళి ఎంపీడీఓ రాధాకృష్ణ మరియు మండల వ్యవసాయ శాఖాధికారిణి అమృత మరియు రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడి కార్మికుల సమ్మెపై

ప్రభుత్వ వైఖరి మారాలి

- అంగన్వాడి కార్మికులతో జగన్మోహన్ రెడ్డి నేరుగా చర్చలు జరిపి సమ్మెను పరిష్కరింపచేయాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర-తిరుపతి : అంగన్వాడీ కార్మికుల సమ్మె నాలుగవ రోజుకు చేరింది ప్రభుత్వం కార్మికుల సమస్యలు పరిష్కరించి సమ్మెను విరమింప చేసే విధంగా కాకుండా రెచ్చగొట్టే రీతిలో సచివాలయ ఉద్యోగులను అంగన్వాడీ కేంద్రాలు తలుపులు బద్దలు కొట్టి ప్రీస్కూల్ నిర్వహించాలని .. మధ్యాహ్న భోజన కార్మికుల చేత భోజనాన్ని సరఫరా చేయాలని ప్రభుత్వం కుట్ర పూరితంగా వ్యవహరిస్తోంది దీనిని సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందని సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి ఒక ప్రకటనలో తెలిపారు ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీ యూనియన్ నాయకులతో నేరుగా ముఖ్యమంత్రి గారే చర్చలు జరిపి మాట తప్పని మడమ తిప్పని ముఖ్యమంత్రి గారు గతంలో ఎన్నికలలో వాగ్దానం చేసిన విధంగా తెలంగాణ కన్న ఒక వెయ్యి రూపాయలు అదనంగా అంగన్వాడీ కార్మికులకు జీతాలు పెంచుతాను అన్న హామీని అమలుపరిచి సుప్రీంకోర్టు చెప్పిన విధంగా గ్రాడ్యుటీని ఇచ్చి చిన్నపాటి సమస్యలను కూడా పరిష్కరించి అంగన్వాడీ సమ్మె ను విరమింప చేయా లని అలా కాకుండా రెచ్చగొట్టే రీతిలో ఉద్యమాలను అణచివేయాలన్న ప్రభుత్వం గనుక ప్రయత్నం చేస్తే గతంలో అంగన్వాడీ కార్మికుల పట్ల అంగన్వాడీ పోరాటాల పట్ల చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అనుసరించిన రీతిలో గుర్రాలతో తొక్కిస్తామని భాష్ప వాయువు ప్రయోగిస్తామని సమ్మెను విచ్ఛిన్నం చేయాలని పథకాలు రచించిన చంద్రబాబు నాయుడుకి తరువాత జరిగిన ఎన్నికల్లో ఏ గతి పట్టిందో ప్రస్తుత జగన్మోహన్ రెడ్డికి కూడా అదే గతి పెడుతుందని అలాంటి పరిస్థితులు తెచ్చుకోకుండా అంగన్వాడీ కార్మికుల సమ్మెను చర్చల ద్వారా పరిష్కరింప చేయాలి అని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని కార్మిక సంఘాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలు అంగన్వాడీ కార్మికుల సమ్మెలో ప్రత్యక్షంగా పాలుపంచుకుంటారని సమ్మె బందు వరకు దాపురిస్తుం దని అలాంటి పరిస్థితి జగన్ మోహన్ రెడ్డి తీసుకురాకూడదు అని ఆయన హితవు పలికారు. కనుక ప్రభుత్వం వెంటనే అంగన్వాడి కార్మికుల సమస్యలు పరిష్కారం చేసి సమ్మెను విరమిం విరమింప చేసేందుకు ప్రయత్నం చేయాలని ఆయన కోరారు.

సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు

సమ్మెను కొనసాగిస్తాం

- ధర్నాలో నేతలు హెచ్చరిక
- అంగన్వాడి కార్యకర్తలు నల్ల బట్టలతో నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలు న్యాయమైన సమస్యలు పరిష్కారం కోసం సమ్మె చేస్తుంటే అర్ధరాత్రిలో అంగన్వాడి సెంటర్లు తాళాలు పగలగొట్టడాన్ని నిరసిస్తూ శుక్రవారం చిత్తూరు ఆర్డీవో కార్యాలయం వద్ద భారీ ఎత్తున నిరసన కార్యక్రమం సిఐటియు-ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏపీ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏపీ అంగన్వాడి వర్కర్స్ అసోసియేషన్ (ఏ ఐ టియు సి) రాష్ట్ర కార్యదర్శి ప్రేమ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పదే పదే చర్చలు పేరుతో సమస్యలు పరిష్కారం చేయకుండా నానబెడుతున్నదని అనివార్య పరిస్థితిలో సమ్మెకు వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. సమ్మె సందర్భంగా సమస్యలను పరిష్కారం చేసే దిశగా ఆలోచించకుండా దౌర్జన్యానికి దిగుతూ సమ్మెలో ఉంటున్న అంగన్వాడీలకు సంబంధం లేకుండా రాత్రుల్లో వెళ్లి సెంటర్ తాళాలు పగలకొట్టడం దుర్మార్గమని ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. గతంలో అనేక పోరాటాలు సందర్భంగా ప్రభుత్వాలు అరెస్టులు చేయడం కేసులు పెట్టడం లాంటి పద్ధతిలో అణచివేయడం ప్రయత్నం చేశారు తప్ప దౌర్జన్యం చేయలేదని నేటి ప్రభుత్వం భౌతికంగా దాడులకు దిగడం దారుణం అన్నారు. ప్రభుత్వం ఇలాగే మొండిగా వ్యవహరిస్తే పోరా టాన్ని ఉధృతం చేస్తామని దానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహిం చాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముఖ్యమైన సమస్యలు వేతనాలు పెంచడం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాటివిటీ అమలు చేయడం లాంటి వాటిని పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటియుసి జిల్లా గౌరవాధ్యక్షులు ఎస్ నాగరాజు, సిఐటియు జిల్లా అధ్యక్షుడు పి. చైతన్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ దౌర్జన్య కాండను తీవ్రంగా ఖండించారు. తప్పుడు పద్ధతుల్లో సమ్మెను భగ్నం చేయాలని చూస్తే అంగన్వాడీల విషయంలో అది సాధ్యం కాదని వాళ్ళ ఐక్యత వాళ్ళు పోరాటం రెట్టింపు అవుతుందని హెచ్చరించారు. మహిళా పక్షపాత అని చెప్పుకునే ప్రభుత్వం అంగన్వాడీలు మహిళలు లాగా కనపడడం లేదా అని ప్రశ్నించారు. అంగన్వాడీలు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని మీరు ఇచ్చిన హామీలే అమలు చేయమని అడుగుతుంటే దౌర్జన్యాలు చేయడం తగదన్నారు. దీనికి తగిన మూల్యం చెల్లించుకో వాల్సి ఉంటుందని హెచ్చరించారు. గత ప్రభుత్వాలు కూడా ఇలా అణచివేయడానికి ప్రయత్నం చేస్తే ప్రభుత్వాన్ని కూల్చేసిన శక్తి అంగన్వాడీలకు ఉందని అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని తెలిపారు. జిల్లాలోని అధికారులు కూడా

2లో

పరిష్కారం చూపేవరకు 'తగ్గేదేలే'

- జీడీ నెల్లూరు అంగన్వాడీల్లో కొంత మోదం..కొంత ఖేదం

ఈనెల 12 నుంచి నిరసన బాట - వెలుగు,సచివాలయ సిబ్బందికి బాధ్యతలు

విశాలాంధ్ర-వెదురుకుప్పం: అంగన్వాడీ కార్యకర్తలు,సిబ్బంది తమ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఈనెల 12 నుంచి విధులను బహిష్కరించి నిరసనబాట పట్టారు. ఈనేపథ్యంలో లబ్దిదారులకు పౌష్టికాహారం అందకుండా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ క్రమంలో ఈనెల 14న వెలుగు సిబ్బంది ,సచివాలయ సిబ్బంది సంయుక్తంగా ఆయా పరిధిలోని అంగన్వాడీ కేంద్రాలు తెరచి విధులు నిర్వహించాలని ఆయా మండలాల్లోని ఎంపీడీఓలు ఆదేశాలు జారీచేశారు.కాగా శుక్రవారం కొన్ని అంగన్వాడీ కేంద్రాలు తాళాలు పగులగొట్టి తెరిచారు.లబ్ధిదారులకు పౌష్టికా హారం అందించారు. అసలేం జరిగిందంటే... జీడి నెల్లూరు నియోజకవర్గంలో జీడి నెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో జీడి నెల్లూరు, పాలసముద్రం,పెనుమూరు మండలాలు ఉన్నాయి.ఈ ప్రాజెక్టు పరిధిలో సుమారు అంగన్వాడీ సిబ్బంది 315 మందినబాట పట్టినట్లు అధికారులు తెలిపారు. అలాగే కార్వేటినగరం ప్రాజెక్టు పరిధిలో కార్వేటినగరం, వెదురుకుప్పం, శ్రీరంగరాజపురం మండలాలు ఉన్నాయి.కాగా 199 మంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు నిరసనలో పాల్గొన్నారని ఆశాఖ అధికారులు చెబుతున్నారు. అయితే శ్రీరంగరాజపురం వివి పురం అంగన్వాడీ కార్యకర్త ఒక్కరు మాత్రం ధర్నా లో పాల్గొనకుండా విధులు నిర్వహిస్తుండడం విశేషం. ఈనెల12 వ తేదీ నుంచి అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలని అంతవరకు నిరసన కొనసాగిస్తామని ప్రకటించి కొనసాగిస్తున్నక్ర మంలో జీడి నెల్లూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో 15 నుంచి యధాతధంగా విధులు

2లో

ఏసీబీ వలలో బందార్ల పల్లి వీఆర్వో

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని బందార్ల పల్లి పంచాయతీ నక్కబాలే పల్లి గ్రామా నికి చెందిన భూమి పేర్ల మార్పులు చేర్పుల విషయంలో వీఆర్వో ఆనంద్ రైతు నుండి 25 వేలు నగదు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు ఏసిబి సీఐ ఈశ్వర్ మరియు ఎస్ఐ నవీన్ ఈ సందర్భంగా శుక్రవారం విలేక రుల సమావేశం ఏర్పాటు చేసి వెళ్ళడించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ

2లో

గ్యాస్ కనెక్షన్ ఉంటే ఉచిత బీమా

30 రోజులలోపు సమాచారం ఇవ్వాలి - ప్రచారం లేక గ్రామీణ ప్రజలకు నష్టం

లబ్ధి దారులను మోసంచేస్తున్న గ్యాస్ డీలర్లు

విశాలాంధ్ర - దక్కిలి : మీకు గ్యాస్ కనెక్షన్ ఉంటే ప్రమాధశవత్తు ప్రమా దం జరిగితే ఉచితంగా రూ.50 లక్షల బీమా పొంద వచ్చు.అయితే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు అవగాహన లేక అర్హులైన వారకి నష్టం జరుగుతుంది .గ్యాస్ కనెక్షన్ లేని ఇల్లు ఉండదు. ప్రతీ ఒక్క కుటుంబానికి ఎల్ పి జి గ్యాస్ కనెక్షన్ ఉన్నప్పటికీ.. ఈ గ్యాస్ సిలిండర్లకు సంబంధించిన విషయాలు వినియోగదారులకు తెలియవు.గ్యాస్ అయి పోయిందా ...సిలిండర్ నింపిచ్చామా? వాడామా? అంత వరకే సగటు వినియోగదారులు ఆలోచిస్తారు.

ప్రమాద బీమా ఉందని తేలియదు:- గ్యాస్ సిలిండర్ ద్వారా ప్రమాదం జరిగితే ప్రమాద బీమా ఉంటుందన్న

2లో

సమ్మెను కొనసాగిస్తాం

(మొదటి పేజీ తరువాయి) ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సరైంది కాదు. చట్టాన్ని కాపాడాల్సిన అధికారులే చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే ఆగ్రహానికి గురి కావాల్సి ఉంటుంది తెలిపారు ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను పరిష్కారం చేసి దిశగా ఆలోచించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్ర మంలో అంగన్వాడి సిఐటీయు నాయకులు సుజని ,బుజ్జి ఏఐటీ యూసీ నాయకులు ప్రభావతి లతోపాటు జ్యోతి, డి.చంద్ర ,కే.రమా దేవి, గోపీనాథ్ , మణి , బాలాజీ రావు,మరియు అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో పాల్గొని నిరసన వ్యక్తం చేశారు అనంతరం చిత్తూరు ఆర్డీవోకు వినతిపత్రం అందజేశారు.

ఏసీబీ వలలో బందార్ల పల్లి వీఆర్వో

(మొదటి పేజీ తరువాయి) బందార్ల పల్లి పంచాయతీ నక్కబాలే పల్లి గ్రామానికి చెందిన ముగ్గురు అన్నదమ్ములు సుమారు ఏడు సంవత్సరాల క్రితం వారి తల్లి పేరు మీద 3 ఎకరాల14 సెంట్ల డీకేటీ భూమిని ముగ్గురు అన్నదమ్ముల పేరుతో సుమారు ఏడు సంవత్సరాల క్రితం పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు అయ్యాయని అయితే పేర్లు తప్పుగా ఉండడంతో సవరించాలని కోరగా వీఆర్వో ఆనంద్ మీ సేవా కేంద్రంలో నమోదు చేసుకుని సంబందిత పత్రాలను తనకు అందజేయాలని సూచించారు వీఆర్వో చెప్పిన విధంగా మీ సేవా కేంద్రంలో నమోదు చేసుకుని సంభందిత పత్రాలు అందజేయ గా అందులో ఉన్న పేర్లు సరిచేసిన ఇవ్వడానికి ముప్పై వేల రూపాయలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేయడంతో రైతు 14400 నెంబరు కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశారు వెంటనే స్పందించిన అధికారులు రైతుకు దిశా నిర్దేశించడంతో శుక్రవారం మండల పరిధిలోని మిట్టపల్లి సమీపంలో వీఆర్వో రైతు నుండి ఇరవైఐదు వేల రూపాయలు తీసుకుంటుండగా రెడ్ తిరుపతి నుండి వచ్చిన ఏసీబీ అధికారులు హ్యాండెడ్ గా పట్టుకోవడంజరిగిందని తెలిపారు

పరిష్కారం చూపేవరకు 'తగ్గేదేలే'

(మొదటి పేజీ తరువాయి) నిర్వహిస్తున్నట్లు సిడిపిఓ వినతశ్రీ తెలిపారు.అయితే కార్వేటి నగరం ప్రాజెక్టు పరిధి లోని అంగన్వాడీ సిబ్బంది మాత్రం డిమాండ్లు పరిస్కారం చూపే వరకు నిరసన విరమించేది లేదని సిడిపిఓ పద్మ సునందకు చెప్పినట్లు వివరించారు.ఒకవేళ రేపు విధులకు హాజరు అవ్వాలన్న సోమవారం మాత్రమే వీలు ఉంటుందని అప్పటి వరకు వెలుగు,సచివాలయ సిబ్బంది కొనసాగుతారని చెప్పారు.దీంతో ఓకే నియోజకవర్గంలో కొంత మోదం.. కొంత ఖేదం..లా పరిస్థితి నెలకొంది.ఓకే నియోజకవర్గం లో అంగన్వాడీలు రెండు నిర్ణయాలు తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది.

గ్యాస్ కనెక్షన్ ఉంటే ఉచిత బీమా

(మొదటి పేజీ తరువాయి) సంగతి చాలా మంది కి తెలియదు.ఇక గ్యాస్ ఏజెన్సీలు సైతం ప్రమాద బీమాపై వినియోగదారులకు అవగాహన కల్పిం చరు. అందుకే గ్యాస్ కస్టమర్లు కచ్చితంగా ఈ బీమా సదుపాయాల గురించి తెలుసుకోవాలి. ఎల్.పి.జి గ్యాస్ కనెక్షన్ తీసుకున్న వారికి రూ. 50 లక్షల వరకు బీమా ఉంటుంది.ఈ విషయం ఎంత మంది ప్రజలకు తెలుసు... ఎంత మంది లబ్ధి పొందారని ఎవరైకైన తెలుసా..గ్యాస్ వాడేవారు తెలుసుకోవాలి ఇలా:-చాలా మంది గ్యాస్ వినియోగదారులకు కేవలం దాన్ని వాడి.. అది అయిపోయాక మళ్లీ నింపించు కోవడం మాత్రమే తెలుసు. అయితే గ్యాస్ ప్రమా దం వల్ల ప్రాణ, ఆస్తి నష్టం సంభవిస్తే.. దానికి గ్యాస్ కంపెనీల నుంచి బీమా సదుపాయం లభిస్తుందని ఎవరికి తెలియదు.గ్యాస్ కనెక్షన్ తీసుకు న్న వెంటనే ఎల్.పి.జీ బీమా సదుపాయం చేయ బడుతుంది.రూ.40 లక్షల ప్రమాద బీమా వర్తి స్తుంది. సిలిండర్ పేలుడు కారణంగా ప్రాణ నష్టం సంభవిస్తే రూ. 50 లక్షల వరకు బీమా లభిస్తుంది. కుటుంబ సభ్యులు ఈ బీమాను క్లెయిమ్ చేసుకోవ చ్చు. ఈ క్రమంలో బీమా కోసం ఎలాంటి అదనపు ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు.బీమాను ఎలా క్లెయిమ్ చేయాలి గ్యాస్ సిలిండర్ ద్వారా ప్రమాదం జరిగి ప్రాణ, ఆస్తి నష్టం జరిగితే.. ఈ ప్రమాదం జరిగిన 30 రోజు లలోపు వినియోగదారుడు అతడు వినియోగించే గ్యాస్ ఏజెన్సీకి, పోలీసు స్టేషన్ కు ప్రమాదం గురిం చి ఫిర్యాదు చేయాలి. అదీ కాక ప్రమాదానికి సంబంధించి పోలీసుల నుంచి ఎఫ్ఐఆర్ కాపీని తీసుకోవాలి. దానితో పాటు మెడికల్ రసీదు, ఆస్పత్రి బిల్లు, ప్రాణ నష్టం జరిగితే పోస్ట్ మార్టం రిపోర్టు, మరణ ధృవీకరణ పత్రాలు అని కలిపి సంబంధిత గ్యాస్ ఏజెన్సీలు వద్ద అందజేసి క్లెయిమ్ చేయించుకోవాలి. రెగ్యూలర్ గా సిలిండర్, స్టవ్ చెకప్ చేయిం చాలి:-బీమాకు అర్హులు కావాలి అంటే రెగ్యూలర్ గా సిలిండర్, స్టవ్ చెకప్ చేయిస్తుండాలి. ఈ పాల సీలో ఎవరినీ మీరు నామినీగా చేయలేరు, ఎవరి పేరు మీద ఉంటే వారికే బీమా లభిస్తుంది. ఇక మీరు క్లెయిమ్ చేసిన ప్రమాదాన్ని మీ ఏజెన్సీ వారు.ఏ కంపెనీ గ్యాస్వాడుతున్నారో వారికి, బీమా కంపెనీలకు పంపిస్తారు.వివరాలకు మీ గ్యాస్ ఏజెన్సీ లనుసంప్రదించాలి.ఈ క్రమంలోనే బిపిసిఎల్, హెచ్ పిసిఎల్, ఇండియన్ ఆయిల్ కంపెనీల కారణంగా ప్రమాదం సంభవిస్తే.. మొత్తం ఖర్చును ఈ కంపెనీలే భరిస్తాయి.

మహిళ దారుణ హత్య

-క్లూటీమ్ పరిశీలన

విశాలాంధ్ర - గంగవరం : మండల కేంద్రం లోని కెనరా బ్యాంక్ వెనక గురువారం రాత్రి మహిళ దారుణ హత్యకు గురైన సంఘటన వెలుగు చూసింది. పోలీసుల కథనం మేరకు లక్ష్మి 40మహిళ పలమనేరు, గంగవ రంలో ప్లాస్టిక్ వ్యర్థాలు అమ్ముకొని జీవనం సాగిస్తూ ఉండేది. గురు వారం కూడా ప్లాస్టిక్ సేకరించి నూతనం నిర్మిస్తున్న ఇంట్లో తల దాచుకుంది ఎవరో గుర్తు తెలియని వ్యక్తి దారుణంగా అత్యాచారం చేసి అనంతరం నీటి డ్రమ్ లో తలక్రిందులుగా వేసి చంపేసి నట్లు అనుమానిస్తున్నారు. దీని పై చిత్తూరు క్లూస్ టీమ్ సంఘటనా స్థలం పరిశీలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాతూ చేస్తున్నారు. పూర్తి విషయాలు పోలీస్ ల విచారణలో తేలాల్సి ఉంది.

సీఎం సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్న సీనియర్ టిడిపి నాయకుడు బోస్

వేడెక్కనున్న పలమనేరు రాజకీయాలు

విశాలాంధ్ర - పలమనేరు :పలమనేరు నియోజకవర్గం 2014 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన సీనియర్ నాయకుడు ఆర్.వి సుభాష్ చంద్రబోస్ శుక్రవారం సాయంత్రం తాడేపల్లి గూడెం నందు, రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి,ఎమ్మెల్సీ భరత్ పలమనేరు ఎమ్మెల్యే వెంకటే గౌడ్ పాల్గొన్నారు.నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయనకు సీఎం సూచించారు. గత ఆదివారం ఆత్మీయ సమావేశంలో ఏ పార్టీలో చేరుతారని ప్రశ్నించి నప్పుడు ఆత్మీయులు ప్రజలతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని నేడు అధికార వైసీపీ పార్టీలో చేరారు.పలమనేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఏనోట విన్నా "బోస్" వైసీపీ పార్టీలో చేరారన్నది హాట్ టాపిక్ గా మారింది.

పిడిఎఫ్ ఎమ్మెల్సీకి సీపీఐ నివాళి

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పిడిఎఫ్ ఎమ్మెల్సీ సాబ్జి అంగన్వాడి సమావేశానికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంతో మృతి చెందిన తో ఆయనకు పుత్తూరు పట్టణంలోని అంగన్వాడి వర్కర్స్ సమ్మెలో ఉన్న సందర్భంగా వారందరూ ఐదు నిమిషాల పాటు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అంగన్వాడి వర్కర్స్ గౌరవ అధ్యక్షులు ప్రసాద్ రావు సిఐటి జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేశు ఏఐటీయూసీ పట్టణ నాయకులు బి మహేష్ వర్కర్స్ అధ్యక్ష కార్యదర్శులు విజయ్ కుమారి, ముని కుమారి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన మృతి చెందడం వల్ల తీరని లోటు అని అన్నారు అనేక ఉద్యమాల్లో శాసనమండలలో ప్రజా సమస్యల పైన మాట్లాడేవారు ఆయస లేని కారణంలో తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు అంగన్వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తుఫాను బాధితులకు రూ 2500 ఆర్థిక సాయం

విశాలాంధ్ర - దక్కలి : తుఫాను బాధితులకు రూ 2500 ఆర్థిక సాయం అందిం చామని ఎంపీపీ గోను రాజశేఖర్ పేర్కొన్నా రు.శుక్రవారం మండలంలోని నగవోలు పంచా యితి గిరిజను, అరుంధతివాడ,దళితవాడ తు ఫాను బాధితులకు నగదు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఎక్కడా ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసు కుందని తెలిపారు. నష్టపోయిన రైతులను, బాధి తులను ఆదుకునేందుకు వెంకటగిరి నియోజక వర్గంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా కుటుంబ సభ్యు డిగా నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి అండగా ఉంటూ భరోసా ఇస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దక్కిలి తాసిల్దార్ రమేష్ బాబు,వైఎస్ఆర్ సీనియర్ నాయకులు కృష్ణయ్య.వైఎస్ఆర్ సిపి నాయకులు మరియు విఆర్వో , వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

అగస్తీశ్వర ఆలయ స్వాగత తోరణానికి భూమిపూజ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలం పెద్దకన్నలిలో వెలసిన అగస్తీశ్వర స్వామి ఆలయ స్వాగత తోరణ పనులకు శుక్రవారం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుమారు రూ.10లక్షలతో ఈ స్వాగత తోరణం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదేవిధంగా గ్రామంలో ఆధ్యాత్మికంగా వాతావరణం ఉండే విధంగా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వేణుగోపాల్ రెడ్డి, స్థపతి కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, కాంట్రాక్టర్ కన్నలి ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు కె విజయ కుమార్ రెడ్డి, పి. సీతారామి రెడ్డి, కె రామచంద్రారెడ్డి, కె.విజయ భాస్కర్ రెడ్డి, జి. బలరామిరెడ్డి, కె.చైతన్య, టి.సురేంద్ర రెడ్డి, ప్రసాద్ స్వామి, రాజశేఖర్ స్వామి, పి.రమేష్, కె సిద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

16న శ్రీసిటీ - శ్రీవాణి" ప్రథమ వార్షికోత్సవ వేడుకలు

-విశిష్ట అతిథుల సమక్షంలో

తరిగొండ వెంగమాంబ భక్తి సాహిత్య స్వరాంజలి కార్యక్రమం

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక "శ్రీవాణి" ప్రథమ వార్షికోత్సవ వేడుకలు రేపు డిసెంబర్ 16న శ్రీసిటీలో ఘనంగా జరుగనున్నాయి.ఈ సందర్భంగా స్థానిక బిజినెస్ సెంటర్లో మధ్యాహ్నం 2 గంటలకు మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ భక్తి సాహిత్య స్వరాంజలి కార్యక్రమం నిర్వహించనున్నారు.ఈ విసూత్న కార్యక్రమంలో టీటీడీ ఎస్వీబీసీ ఛానల్ చైర్మన్ డా. సాయికృష్ణ యాచేంద్ర,టీటీడీ శ్వేతా మాజీ డైరెక్టర్ భూమన్, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య భూమన కుసుమ కుమారి ముఖ్య అతిథులుగా పాల్గొని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తురాలైన వెంగమాంబ జీవత విశేషాలను, స్వామిపై ఆమె రచించిన గేయాలు, పద్యాలు, యక్ష గానాలను వివరిస్తారు. స్త్రీసిటీ, గ్రీన్సిటీ,కూల్సిటీ ఇలా పలు ప్రత్యేకతలను సంతరించుకొని,పారిశ్రామిక పెట్టుబడులకు కేంద్రంగా, నిరుద్యోగుల పాలిట ఉపాధి కల్పతరువుగా విరాజిల్లుతున్న శ్రీసిటీలో ఆధ్యాత్మికం, సాహిత్యం, కళలు కూడా ఓ భాగం కావాలన్న శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి ఆకాంక్షతో 2022 డిసెంబర్ 17 న ఏర్పేడు వ్యాసాశ్రమ పీఠాధిపతి చేతుల మీదుగా శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక "శ్రీవాణి" ఆవిర్భవించింది. శ్రీవాణి ద్వారా ఈ ఏడాదంతా చురుగ్గా పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ పలువురి ప్రశంసలు, అభినందనలు అందుకుంది.స్థానికంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తూ, ఇటీవల నెల్లూరు, చెన్నైలో అన్నమయ్య సంకీర్తనావళి కార్యక్రమాన్ని నిర్వహించి సాహితీప్రియులను విశేషంగా ఆకట్టుకున్నది.

బాధలు వింటూ.. భరోసా కల్పిస్తూ..!

-సంక్షేమ పథకాలతో మిన్నంటిన సంతోషం

-గడప గడపకు ఆత్మీయ పలకరింపులి చెవిరెడ్డి లక్ష్మీ

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : పల్లె జనం బాధలు వింటూ.. నేనున్నాన్న భరోసా కల్పిస్తూ చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మీ చేపట్టిన గడప గడపకు ఆత్మీయ పలకరింపు కార్యక్రమం విజయవంతంగా సాగింది. తిరుపతి రూరల్ మండలం మండలం పద్మావతిపురం పంచాయతీ పరిధిలో శుక్రవారం గడప గడపకు వెళ్లి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేపట్టిన అభివృద్ధి పనులు గురించి తెలియజేశారు. ఆ తర్వాత స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని తన వెంట వచ్చిన పార్టీ నేతలు చర్చించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో నివాసముంటున్న కొంత మంది వయో వృద్ధులు పట్ల చెవిరెడ్డి లక్ష్మీ చూపిన ఆత్మీయతకు సర్వత్రా హర్షం వ్యక్తమైంది. జగనన్న తమకు అందించే పింఛన్లతో గౌరవం పెరిగిందని సంతృప్తి వ్యక్తం చేశారు. అడగకుండానే ప్రజల అవసరాలు తెలుసుకుని అన్నీ చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి బిడ్డ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి గడపలో చెవిరెడ్డి లక్ష్మీ పట్ల ఆప్యాయతను చూపిస్తూ గడప గడపలో హారతి పట్టి పూల వర్షం కురిపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

అంగనవాడి కార్యకర్తలకు న్యాయంచేయాలి: సీపీఐ, టిడిపి

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిక : అంగన్వాడి కార్యకర్తలు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడి కార్యకర్తలు గత మూడు రోజులుగా మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ఎదుట సమ్మె అందరికీ విదితమే శుక్రవారం అంగనవాడి ప్రాజెక్టు మండల అధ్యక్షురాలు ప్రమీలమ్మ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సమ్మెకు మద్దతుగా సిపిఐ నాయకులు తెలుగుదేశం పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకుడు జిల్లా కార్యవర్గ సభ్యుడు కత్తి రవి, టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, ఐఎఫ్ టియు రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు శోభ లు మాట్లాడుతూ అంగనవాడి వ్యవస్థ ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఎన్నో సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించ కొరకు పలు పర్యాయాలు నిరసనలు చేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.అంగన్వాడి కార్యకర్తలు పని భారం పని ఒత్తిడి పనికి తగిన జీతం లాంటి సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు.అంగన్వాడి లకు ఇచ్చిన హామీల మేరకు తెలంగాణ కన్నా ఎక్కువ వేతనాలు పెంచాలని,మిని వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలని, వైయస్సార్ సంపూర్ణ పోషక మెనూ చార్జీలు పెంచాలి, ప్రభుత్వమే గ్యాస్ లు సరఫరా చేయాలి, 2016 సంవత్సరాల టిడిపిలో పెండింగ్లో ఉన్న బకాయిలు బిల్లులు అద్దె భవనాలు రుసుము చెల్లించాలన్నారు, ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూడు 'యాప్' లను రద్దుపరిచి,ఒకే 'యాప్' ద్వార విధులు నిర్వ హించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు, రిటైర్డ్ బెనిఫిట్స్ 5 లక్షల వరకు పెంచాలని ఆఖరి వేతనంలో 50% పెన్షన్ ఇవ్వాలని హెల్పర్ల ప్రమోషన్లు నిబంధనలను రూపొంది ంచాలని రాజకీయ జోక్యం అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆయా సమస్యలు పరిష్కరించాలని సమ్మె తీవ్రత పెంచ తామన్నారు సమ్మెకు సంబంధించి ఇప్పటికే ఉన్నతాధికారులకు నోటీసులు అందజేశా మన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్నయ్య నాయుడు, మధు నాయుడు, కృష్ణవేణి, సుదర్శన దేవి, ప్రసూన, సువర్ణ, అంగననవాడి కార్యకర్తలుమినిఅంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

క్రీడలపట్ల మహిళలు ఆసక్తి చూపాలి

---- ఎంపీడీవో సాయి లహరి ----

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: గ్రామీణ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్నఆడుదాం ఆంధ్రా' క్రీడలపట్ల మహిళలు ఆసక్తి చూపాలని ఎంపీడీవో సాయి లహరి శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 'ఇది అందరి ఆట, యువత, కిషోర్ బాలికలకు ,స్త్రీలకు ఆటతో ఆరోగ్యానికి మంచిదన్నారు. గ్రామీణ ప్రాంతాలలో ఉన్న మహిళల లో ఉన్న ప్రతిభను వెలికితీసి గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం మన్నారు. మండలంలో సుమారు 3192 రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి, ప్రస్తుతం 1,402 వచ్చాయి పురుషులు 1109 మంది మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకున్నారు, మహిళలు 293 మంది తక్కువ నమోదు చేసుకున్నారు, మహిళలలో అవగాహన లేకపోవడం వల్ల క్రీడ లు పట్ల మొత్తం చూపలేకపోతున్నారు, సంబంధిత అధికారులు గ్రామా లలో మహిళలు ప్రోత్సహించి క్రీడల పట్ల ఆసక్తి కలిగే విధంగా అవగాహన కల్పిం చాలన్నారు రిజిస్ట్రేషన్లు ఈనెల 17వ తేదీ వరకు ఉన్నాయి, ఈనెల 26వ తేదీన ఆడుదాం ఆంధ్రా కు వాయిదా వేశారు ఈ సదవకాశాన్ని ఉపయో గించుకునే విధంగా క్రీడాకారుల మండల యువత కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ఆడు దాం ఆంధ్రా' ప్రజల్లో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహిం చడం మరియు యువత ప్రతిభను గుర్తించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రోత్సహించేందుకు సిద్ధం చేసిన వేదికే 'ఆడుదాం ఆంధ్రా' అని పేర్కొన్నారు.

పి ఆర్ ఏ ఈ బాధ్యతలు స్వీకారం

విశాలాంధ్ర -బాలాయపల్లి: బాలాయపల్లి మండల పి ఆర్ ఏ ఈ గా వెంకట కృష్ణయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. మండలం లో గడప గడప కు మన ప్రభుత్వం పనులు లో సీసీ రోడ్లు నిర్మాణం లో వెనుకబడి ఉండటం తో వెంకటగిరి వైసీపీ సమన్వయ కర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి సూచనలు తో ఆయన నియమించినట్లు సమాచారం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై పెట్టిన బాధ్యత ను సక్రమంగా నిర్వహిస్తానన్నారు. సీసీ రోడ్లు నిర్మాణం వేగవంతం అయ్యేలా తన వంతు కృషి చేస్తానన్నారు.

పంచాయతీ కార్యదర్శులు శిక్షణ

విశాలాంధ్ర - బాలాయపల్లి : బాలాయపల్లి మండలములోని పంచాయతీ కార్యదర్శులకు గ్రామ పంచాయతీ పరిపాలనా విధానం పై శుక్రవారం స్థానిక సచివాలయం లో వి వో పి ఆర్ డి శ్రీనివాసులు ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్ర మం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిర్వహణ, మూడు అంచల పంచాయతీ రాజ్ సంస్థల మధ్య సమన్వయం సాధించడం కోసం పాటించవలసిన మూల సూత్రాలు, గ్రామ పంచాయతీల సమావేశాల నిర్వహణ, గ్రామ పంచాయతీల తీర్మానాల అమలు, గ్రామ పంచాయతీ సాధా రణ నిధులలో ఆదాయ మార్గాలు, గ్రామ పంచాయతీకి లభ్యమైన నిధులతో వివిధ పనుల కొరకు బడ్జెట్ కేటాయింపు ఎలా చేయాలి అనే అంశాలపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు డి. మోహన్ రాజు, పి. దయాకర్, సి. బాలాజీరావు, టి. రామ్మోహన్, కె. రాజయ్య, సి. హెచ్. వినోద్ కుమార్, కె. గ్రీష్మజ, వై. కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు నష్టపరిహారం పంపిణీ

విశాలాంధ్ర - బుచ్చి నాయుడు కండ్రిగ :- మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వర్షం నీరు గృహాలలో కి చేరిన కుటుంబాలకు గుర్తించి గురువారం నష్టపరిహారం అధికారులు చెల్లించారు. బుచ్చినాయుడు కండ్రి గ పంచాయతీ పరిధిలోని తంగెళ్లపురం గిరిజన కాలనీలో 19 కుటుంబాలకు సుమారు 42000 వేలు రూ అందించారు, ఈ సందర్భంగా ఉపసర్పంచ్ కె ఎం రాజా మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన గిరిజనుల జీవనకొరకు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గిరిజనుల కుటుంబాల ఆకలి తీర్చడానికి ప్రభుత్వం అందించిన సహాయాన్ని అందజేశామన్నారు. వీఆర్వో మోహన్, పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, వాలంటీర్ జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభ

విశాలాంధ్ర -తిరుపతి : స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో సోమవారం ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బహిరంగ సభ జరిగింది. మండలంలోని 24 పంచాయతీల్లో 2022-23 ఆర్థిక సంవత్సరం లో 11429490 రూపాయలు ఇరిగేషన్ లో మన్నూరు గ్రామంలో 2233327 రూపాయలు తో చేపట్టిన పనులను సామాజిక తనిఖీ బృందాలు పరిశీలించి గుర్తించిన అవకతవకలపై చర్చించారు. తనిఖీలో రూ.227000లను రికవరీకి ఆదేశించారు కార్యక్రమంలో ఎంపీపీ భాస్కర్ రెడ్డి, ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్, జిల్లా విజిలెన్స్ అధికారి భాగ్యలక్ష్మి, క్లస్టర్ ఏపీడి వరప్రసాద్, ఎంపీడీఓ ప్రమీల రాణి, ఏపీవో మృత్యుంజయ, సోషల్ ఆడిట్ ఎస్ ఆర్ పి నాగరాజు తదితరులు పాల్గొన్నారు

అంగన్వాడీ కార్మికుల సమ్మెకు మద్దతు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అంగన్వాడి కార్మికులు వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా ఏఐటియుసి ఐఎఫ్టియు జాయింట్ కమిటీగా ఏర్పడి సమ్మెకు వెళ్లడం జరిగిం దని ఈరోజుటికి నాలుగో రోజుకు చేరుకున్నది ఈ సందర్భంగా కాళహస్తిలో జరుగుతున్న అంగన్వాడీ కార్మికుల దీక్షా శిబిరం వద్దకు ఏఐటీయూసీ శ్రీకాళ హస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వై ఎస్ మణి వెళ్లి మద్దతు ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డితో జరిగిన అంగన్వాడీల చర్చలు విఫలమ య్యాయి. ఆర్థిక అంశాలు మినహా మిగిలిన స్వల్ప విషయాలను పరిష్కారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో డిసెంబర్ 12 నుండినిర వదిసమ్మెకు వెళ్లాలని అంగన్వాడీ 3 యూనియన్లు నిర్ణయించాయి. అధికారం లోకి వచ్చిన పుటి నుంచి మాటలు చెప్పడం మినహా అంగన్వాడీలకు చేసిన మేలు ఏమీ లేదు... జగన్మోహన్ రెడ్డిగారు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏవీ అమ లు కాలేదు. తెలంగాణ కంటే ఎక్కువ వేతనం ఇస్తానని చెప్పిన హామీ అమలు కాలేదు. ప్రస్తుతం తెలంగాణలో రెండుసార్లు వేతనాలు పెరిగినప్పటికీ, మరి యు కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వస్తే 18 వేల రూపాయ లుఅంగన్వాడీలకు ఇస్తామని ప్రకటించింది మరియు ఆంధ్రప్రదేశ్లో అనేక పర్యాయములు అడిగినప్పటికీ1000 తప్ప తెలంగాణ మాదిరి వేతనాలు పెంచలేదు .పని భారం విపరీతంగా పెరిగింది. యాప్ ల పేరిట ఇబ్బంది పెడుతున్నారు. సుప్రీంకోర్టు నిర్ణయించిన గ్రాట్యుటీని అమలు చేయడం లేదు. మినీసెంటర్లు మెన్ సెంటర్లుగా మార్చలేదు.. హెల్పర్ల ప్రమోషన్ ,కనీసం సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీలకు కనీసం మట్టి ఖర్చులు ఇవ్వటంలేదు.పోనులు పనిచేయకపోయినా ఫేస్ యాప్ వేయాలని వేధింపులకు గురి చేస్తున్నారు. ఈ పద్ధతి ప్రభుత్వానికి తగదని లేనిపక్షంలో అన్ని యూనియన్లు పార్టీలు కలిసి పెద్ద ఎత్తున అంగన్వాడీ కార్మికులకు మద్దతు ప్రకటించాల్సి ఉంటుందని అలాంటి పరిస్థితి రాష్ట్రంలో తీసుకురావద్దని మనీ హితో పలికారు ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐటియుసి నియోజకవర్గ ఉపాధ్యక్షులు పి మోహన్ రెడ్డి.

బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీతో

ప్రజా జీవనం మెరుగుపడుతుంది

విశాలాంధ్ర - పుంగనూరు: మండలంలోని మోదుగులపల్లె ఎం సి పల్లి పంచాయతీ పరిధిలో టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ చల్లా రామచంద్రారెడ్డి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల రమణ ఆదేశాల మేరకు టిడిపి నాయకులు జనసేన నాయకులు శుక్రవారం రోజున బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని వాడవాడలా ఇంటింట నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఇంటింటా పంచి అవగాహన కల్పించడం జరిగింది ఈ సందర్భంగా టిడిపి జనసేన నేతలు మాట్లాడుతూ బాబు సూరి కి భవిష్యత్తుకు గ్యారెంటీతో ప్రజాజీవనం మెరుగుపడుతుందని పేర్కొనడం జరిగింది 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ప్రతినెల 1500 రూపాయలు నగదు ఇవ్వడం జరుగుతుందని అదే రీతిలో మహిళలకు రాష్ట్రంలో ఎక్కడైనా ప్రయాణించే విధంగా ఉచిత బస్సు ప్రయాణం కలుగుతుందని ప్రత్యేక మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లతోపాటు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందన్నారు అదేవిధంగా మహిళలకు రిజర్వేషన్లు పెంచి రాజకీయంగా వారికి భరోసా కల్పించడం జరుగుతుందని అంతేగాక బీసీలను ఆదుకునే విధంగా ప్రత్యేక రక్షణ చట్టాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చేయడం కోసం రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం 15000 రూపాయలు రైతన్న ఖాతాలో జమ చేస్తూ విత్తనాలు ఎరువులు డ్రిప్పు రాయితీపై రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగాలు కల్పించడంతోపాటు అనేక జాతీయ పరిశ్రమలను రాష్ట్రానికి తెచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వడం జరుగుతుందన్నారు అంతేగాక పోలవరం పూర్తి చేసి సాగునీరు ఇవ్వడంతో పాటు రాజధాని లేని రాష్ట్రానికి రాజధాని నిర్మించి దేశంలో రాష్ట్రాన్ని ప్రథమ స్థానంలో నిలపడం జరుగుతుందన్నారు పైవన్నీ మనకు కావాలంటే రాబోయే 2024 ఎన్నికల్లో టిడిపి జనసేన ఉమ్మడి పార్టీల ప్రభుత్వాన్ని ప్రజలు ఎన్నుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ రూరల్ పార్టీ అధ్యక్షులు వీరుపాక్షి నాయకులు సివిరెడ్డి జనసేన ప్రోగ్రాం కార్యదర్శి చైతన్య రాయల్ కుమార్ గంగాధర హరినాయక్ బాలాజీ నాయక్ మురళి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమంలో మంత్రి సోదరులు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక వ్యవహారాల యువజన సర్వీసుల, క్రీడా శాఖ మంత్రివర్యులు ఆర్కే రోజా ఆదేశాలను అనుస రించి మంత్రి సోదరులు వై.రాంప్రసాద్ రెడ్డి వడమాలపేట మండలం వడమాల సందు ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సోదరులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అంటే. జగన్ ఉంటేనే సంక్షేమ పథకాలు, అభివృద్ధులు రైతులకి, మహిళలకు, పేద ప్రజల అభివృద్ధికి రాష్ట్రంలోని పిల్లల భవిష్యత్తు, అలాగే గ్రామాలలో పట్టణాలలో అభివృద్ధి జరుగుతాయని చెప్పారు జగనన్న ఉంటేనే పేదరికం లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంటాయని తెలిపారు. జగనన్న ఉంటేనే అన్ని మతాల వారికి సంక్షేమ అభివృద్ధి అందుతాయని, జగనన్న ఉంటేనే ఈ రాష్ట్ర అభివృద్ధి కూడా జరుగుతాయని తెలియచేశారు. ఇన్ని మంచి కార్యాలు చేస్తున్న జగనన్నని మళ్లీ 2024లో ముఖ్యమంత్రిగా నగిరిలో రోజమని ఎమ్మెల్యేగా మీరందరూ ఆశీర్వదించాలని కోరారు ఈ సందర్భంగా వడమాల వైఎస్ఆర్సిపి నాయకులు మంత్రి సోదరులకి ఘన స్వాగతం పలికారుఈకార్యక్రమంలో మండలం ఎంపీపీ, వైస్ ఎంపీపీలు ఆర్బికే చైర్మన్, ఎంపీటీసీలు, సర్పంచులు కోఆప్షన్ సభ్యులు, జేసీఎస్ కన్వీనర్ పార్టీ కన్వీనర్, బోర్డ్ డైరెక్టర్లు చైర్మన్లు వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు అధికారులు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు బాలోత్సవ కమిటీ ఏర్పాటు

అధ్యక్షులుగా పి.తులసి నాదంనాయుడు, కార్యదర్శిగా ఎమ్.ఎస్ యుగంధర్‌బాబు

విశాలాంధ్ర - పలమనేరు : పాఠశాల స్థాయి పిల్లల్లో సామాజిక స్పృహ దేశభక్తి వ్యక్తిత్వ వికాసం శాస్త్రీయ దృక్పథం జ్ఞాపక శక్తి ఆనందం లాంటివి పెంపొందించే విధంగా ప్రతి సంవత్సరం పలమనేరు బాలోత్సవం పేరిట కార్యక్రమాల నిర్వహించడం కోసం శుక్రవారం కళామందిరంలో ఒక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పి తులసి నాదం నాయుడు ఉపాధ్యక్షులుగా జెటిడిఫౌండేషన్ ధనుంజయ, మల్లీ చెల్ల దేవేంద్ర, భాస్కరయ్య ,శివశంకర్ రెడ్డి,పుష్ప, నీలిమ, రూప, ప్రధాన కార్యదర్శిగా ఎమ్. ఎస్. యుగంధర్ బాబు, కార్యదర్శులుగా జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, గురుమూర్తి,పి.సీ బాబు, చంద్రశేఖరయ్య, వీరభద్ర గౌడ్, సిద్ధార్థ,బ్రహ్మానందం ,బాల కృష్ణ, ఆనంద బెన్,కుబేర నాయుడు,రామమూర్తి,గీత, కవిత, కోశాధికారులుగా గిరిధర మూర్తి,సుదర్శన చారి, గౌరవ అధ్యక్షులుగా శ్రీపురం సీతారామయ్య,సలహాదారులుగా పలమనేరు బాలాజీ, పరుశురాం,లీలారాణి, వేణు, గోపాల్ రెడ్డి, బాలసుందరం, శ్రీనివాసులు, కుమారస్వామి రెడ్డి, ఆనందబాబు లనుఎన్నుకున్నారు.

అంగన్వాడీలకు మద్దతుగా టిడిపి

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద గత నాలుగు రోజులుగా తమ న్యాయమైన హామీలను నెరవేర్చాలని డిమాండ్ తో నిరవధిక సమ్మె చేస్తున్న అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ కు మద్దతు తెలియజేసిన గంగవరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు... ఈ సందర్భంగా గంగవరం మండల పార్టీ అధ్యక్షులు సోమశేఖర్ గౌడ్ తెలుగు యువత నాయకులు గిరిధర్ గోపాల్ లతోపాటు అంగన్వాడి యూనియన్ నాయకురాళ్లు ఏపీ ప్రగతి శీల అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐ ఆఫ్ టి యు వి.ఆర్.జ్యోతి, ఏఐటీయూసీ పలమనేరు నియోజకవర్గ ప్రాజెక్టు కార్యదర్శి శాం తి, అంగన్ వాడి ప్రాజెక్టు కార్యదర్శి ఐఎఫ్టియు ఆర్. వెంకటరత్నమ్మ తదితరులు ప్రసంగించారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అమర్నాథరెడ్డి, రెడ్డప్ప, వెంకటరమణారెడ్డి, వెంకటేశులు నాయుడు, అమరనాథ రెడ్డి, చిట్టి బాబు, రహీం,రవి,రాము,యుగంధర్‌లతోపాటుసిఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు గిరిధర్, సుబ్రహ్మణ్యం మరియు శకుంతల, లక్ష్మి, మహేశ్వరీ, రాధమ్మ, సరోజ పాల్గొన్నారు.

నల్ల దుస్తులు ధరించి.. మోకాళ్లపై నిలబడి నిరసన

విశాలాంధ్ర - వి. కోట: అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు, మిని వర్కర్లు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటితో నాలుగో రోజుకు చేరుకుంది. ఏఐటియుసి, సిఐటియు, ఐద్వా లతో కలసి స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పా టు చేసిన దీక్షా శిబిరంలో సమ్మెలో పాల్గొన్న అంగన్వాడీ కార్యకర్తలు నల్ల దుస్తులు ధరించి మోకాళ్ల పై నిలబడి ప్రభుత్వ ప్రతిరేక విధానాలపై నిరసన వ్యక్తం చేశారు. .అనంతరం దీక్షా శిబిరం నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం జాతీయ రహదారిపై బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ప్రెసిడెంట్ టి. జి. సుజాత, ప్రాజెక్టు సెక్రటరీ డి. జ్యోతి, ప్రాజెక్టు అధ్యక్షురాలుశ్యామల,కార్యదర్శిఅనిత,మండలకార్యదర్శిజీవిత,నాగభూషణ,శోభావతితో పాటు మండలంలోని అంగన్వాడీ హెల్పర్స్, మినీ వర్కర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం: రాస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమంలోని వృద్ధులకు శుక్రవారం మాధవి,వసంతకుమార్ దంపతుల కుమార్తె మోక్షిక మొదటి జన్మదిన సందర్భంగా మధ్యాహ్నం అన్నదానం చేపట్టారు. అలాగే వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు పళ్లు, స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృద్ధాశ్రమంలో అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు, రాస్ కోఆర్డినేటర్ ప్రకాష్ పలువురు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులను ఆదరించాలి

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- ప్రత్యేక ప్రతిభావంతులను అందరూ ఆదరించాలని ఎంపీపీ సురేంద్ర నాథ్ రెడ్డి అన్నారు. పులిచెర్ల ఎంఆర్ సి కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక ప్రతిభావంతులకు ట్యాబ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాణి, ఎంఈఓ లు సిద్ధరామయ్య ,పోకల తాతయ్య పీహెచ్ సి చైర్మన్ రవీంద్రనాథ్ రెడ్డి, వైసీపీ మండల అధ్యక్షుడు నాదముని రెడ్డి, ఐఈ ఆర్ టి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

డిసెంబరు 17న అన్నమాచార్య కళామందిరంలో శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి 135వ జయంతి

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ :టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో డిసెంబరు 17వ తేదీన తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి 135వ జయంతి కార్యక్రమాలు జరగనున్నాయి.ఈ సందర్భంగా ఉదయం 8.30 గంటలకు శ్వేత భవనం ఎదురుగా గల శ్రీ సాధు సుబ్రహ్మణ్య శాస్త్రి విగ్రహానికి పుష్పాంజలి కార్యక్రమం ఉంటుంది. అనంతరం ఉదయం 9 గంటలకు అన్నమాచార్య కళామందిరంలో సభా కార్యక్రమం నిర్వహిస్తారు.

భవిష్యత్తు తరాలకు సీఎం భరోసా

ప్రభుత్వ పథకాల అమలు.. కుల, మత, రాజకీయాలకు అతీతం..
- తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర - యర్రావారిపాళ్యం :యర్రావారిపాలెం మండలంలో.. విజయవంతంగా "ఆంధ్రప్రదేశ్ కు జగన్ ఎందుకు కావాలంటే" కార్యక్రమంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడు తూ..గత ప్రభుత్వానికి.. నేటి ప్రభుత్వానికి ఉన్న వ్యత్యాసాన్ని పరిశీలి చాలని.. సీఎం జగన్ పాలనలో జరిగిన మేలును గుర్తించి ఆదరిం చాలని తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి విన్నవించారు. 2019 వరకు రూ.1000 గా ఉన్న పింఛన్లు నేడు రూ.3 వేల వరకు పెంపు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. సచివాల యం వ్యవస్థ ద్వారా ప్రజలకు సమర్ధ వంతంగా సేవలు అందిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ కుటుంబాలకు రైతు భరోసా కేంద్రాలు అండగా నిలుస్తు న్నాయని వివరించారు. ప్రజలకు విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు కల్పన, పరిశ్రమల స్థాపన.. వంటి తదితర రంగాలలో ఆంధ్రరాష్ట్రం ముందు జలో ఉందన్నారు. అందుకే సీఎం జగన్ కావాలని పిలుపునిచ్చారు. కరోనా కాలంలో అప్రమత్తమై ప్రాణనష్టం లేకుండా చర్యలు చేపట్టారని కొనియాడారు. ప్రజా నాయకుడైన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరి ప్రజలకు కుటుంబ సభ్యుడై నిరంతరంగా అంద ుబాటులో ఉంటూ సేవ చేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. కరోనా కాలంలో, ప్రకృతి వైపరీత్యాలలో, పండుగల సమయంలో అండగా నిలిచారు. పెళ్లి కానుకలు అందజేయడం, ప్రజాభీష్టం మేరకు అభివృద్ధి పనులు, రచ్చబండలు, సిమెంట్ బెంచీలు చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నాడు - నేడు పథకం నిధులతో అద్వితీయంగా తీర్చిదిద్దారని తెలియజేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆదరించి ఆశీర్వదించాలని కోరారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనయుడిగా, కష్టపడే తత్వాన్ని.. ప్రజలకు అంకిత భావం.. నిస్వార్థంగా సేవ చేసే విధానాన్ని ఆయన నుంచి అలవర్చుకున్నానని తెలిపారు. .అభివృద్ధి పనులు ఇలా.. మండల పరిధిలో నెరబైలు గ్రామంలో రూ.33.57 కోట్ల సంక్షేమ నిధులు పంపిణీ చేయగా, రూ.10.27 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. యర్రావారి పాలెంలో గడిచిన 4 ఏళ్లలో ఏకంగా రూ.253 కోట్ల సంక్షేమ నిధులు ప్రజల ఖాతాల్లో జమ చేయగా, రూ. 7.79 కోట్లతో అభివృద్ధి పనులు చేశామని వివరించారు. చెరుకు వారి పల్లిలో రూ.17.36 కోట్ల సంక్షేమం కోసం, రూ.7.57 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఉదయమాణిక్యంలో రూ.19.35 కోట్లు సంక్షేమం కోసం, రూ.7.55 కోట్లు అభివృద్ధికి కేటాయించామని వెల్లడించారు. కూరపర్తి వారిపల్లిలో రూ.13.59 సంక్షేమానికి, రూ.3.20 కోట్లతో అభివృద్ధి పనులకు ఖర్చు చేసినట్లు వివరించారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ, సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, ఎంపిడిఓ, ఇతర సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఏపీ సీడ్స్ కూడలిలో శివుని విగ్రహం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణ శివారులోని ఏపీ సీడ్స్ కూడలిలో శివుని విగ్రహం ఏర్పాటు చేయడానికి శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ముక్కంటి ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు చేతుల మీదుగా ఈ భూమిపూజ జరిగి ంది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏపీ సీడ్స్ కూడలి వద్ద శివుడు ధ్యానం ముద్ర ఉండే విధంగా విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నా మన్నారు. గతంలో నాయుడుపేట బైపాస్ వద్ద నందీశ్వరుడు, ఎంజీఎం హాస్పిటల్ వద్ద భక్త కన్నప్ప విగ్రహం ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఇపుడు ఏపీ సీడ్స్ కూడలి వద్ద సుమారు రూ.5 లక్షలతో ఈ విగ్రహం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ వేణుగోపాల్ రెడ్డి, స్థపతి కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ బాలాజీ, కాంట్రాక్టర్ బాబు, మాజీ కౌన్సిలర్ గిరి, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగమేళా విజయవంతం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ఎస్సీయే ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో జేకేసీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఉద్యోగ మేళా విజయవంతమైంది. క్వెస్ కార్ప్, గ్లోబల్ భారత్ హెచ్ ఆర్ సొల్యూషన్స్ ప్రతినిధులు ఈ ఉద్యోగ మేళాకు హాజరయ్యారు. ఇందులో విద్యార్థులు, నిరుద్యోగులు కలిసి 40 మంది హాజరయ్యారు. వీరందరికీ ముఖాముఖి నిర్వహించి ప్రతిభ కనబరిచిన 25మందిని ఉద్యోగానికి ఎంపిక చేసి నియామక పత్రాలు అందజేశారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.13వేల నుంచి రూ.20వేలు వేతనం, ఇతర అలవెన్సులు ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీలత, వైస్ ప్రిన్సిపాల్ మురళి, జేకేసీ సమన్వయకర్త గంగారాం, ఎఫ్ టీఎం పి.గిరిజమ్మ, కంపెనీ ప్రతినిధులు వినయ్ కుమార్, శ్రావణ్ పాల్గొన్నారు.

వైద్యాధికారులకు ఘన సన్మానం

విశాలాంధ్ర- కార్వేటినగరం : కత్తెరపల్లిలోని పీహెచ్‌సిలో పనిచేసే బదిలీపై వెళ్లిన వైజాగ్ గారు డాక్టర్ ఎస్.గోపీనాథ్,డాక్టర్ యూసఫ్ లను వైద్య సిబ్బంది, వై అధికారులు డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ హేమశ్రీ, వైద్య సిబ్బంది శుక్రవారం కత్తెరపల్లి పీహెచ్‌సిలో శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు గుణవతి లోకనాథ్ నాయుడు మాట్లాడుతూ తత్తరపల్లి పిహెచ్‌సిలో ఏర్పాటుకు డిబేట్ సీఎం నారాయ ణస్వామి కృషి అదేవిధంగా ఎంపీపీ లత బాలాజీ కృషి ఎంతో ఉంద న్నారు. డాక్టర్ గోపీనాథ్ ఆధ్వర్యంలో ఓపి కూడా చాలా పెరిగిందన్నారు. చాలామందికి కత్తెరపల్లి పీహెచ్‌సిలో ఎంతో ఉపయోగకరంగా ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా కత్తెరపల్లి ఉప సర్పంచ్ కుప్పయ్య, గ్రామస్తులు కుప్పారెడ్డి పలువురు వైద్యాధికారుల సేవలను కొనియాడారు.104 వాహన సభలు కూడా బేష్ గా ఉందని పలువురు వివరించారు. అదేవిధంగా స్టాఫ్ నర్స్ సునీత,కంప్యూటర్ ఆపరేటర్ కరుణశ్రీలను కూడా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజేశ్వరి, పీహెచ్ఎన్ గౌరి, సూపర్వైజర్ త్యాగరాజు, హిదాయతుల్లా,అంబ్రష్ రాజు, సుమన్, మణి,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ఇంధన పొదుపు పై జాతీయ సదస్సు

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణ సమీపంలోని మదర్ తెరిసా ఇంజినీరింగ్ కళాశాలలో ఈ ఈ ఈ విభాగము ఆధ్వర్యంలో ఇంధన పొదుపు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒక జాతీయ సదస్సును నిర్వహించడం జరిగిందనిఈ ఈ ఈ, ఈ సి ఈ,ఏ ఐ డి సి విద్యార్థులు మరియుడి సి విద్యార్థులు ఈ సదస్సులో కళాశాల కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు తెలిపారు. తమిళనాడుకు చెందిన హోసూర్ లోని సొల్యూషన్ యొక్క డైరెక్టర్ పి సురేంద్ర ఉపన్యాసం చేశారని ఇంధన పొదుపులో ఇంజనీర్ల యొక్క పాత్ర అనే అంశం గురించి ఇంధన పొదుపు యొక్క ఆవశ్యకతను గూర్చి వారు వివరించారని ఎం. రవీంద్రబాబు తెలిపారు. ఈ డైరెక్టర్ ద్వారా కంపెనీ వారితో కళాశాల వారు ఎం ఓ యు కూడా కుదుర్చుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం. రవీంద్రబాబు, చైర్మన్ ఎం ఆర్ సునీల్, అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీకాంత్ రెడ్డి,ఈ ఈ ఈ విభాగపుసీనియర్ లెక్చరర్ కృష్ణారెడ్డి, హెచ్ ఓ డి లు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల సమస్యలు పరిష్కరించండి: జనసేన

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: దీర్ఘకాలికంగా పెండింగులో ఉన్న అంగన్వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోట డిమాండు చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు నాలుగు రోజులుగా చేస్తున్న సమ్మెకు శుక్రవారం ఆమె సంఘీభావం తెలియచేశారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ... పాదయాత్రలో నా అక్క చెల్లెమ్మలు అని ప్రగల్బాలు పలికిన జగన్ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 2లక్షల మంది నిరసన చేస్తుంటే పట్టించుకోకుండా ఉండడం బాధాకరమన్నారు. కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని, గ్రాట్యుటీ , పెన్షన్ డిమాండ్ లు అమలు చేయాలని ఆమె కోరారు. సుప్రీం కోర్టు ఆదేశాలు సైతం అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. మూడు నెలలు దాటాక జనసేన - టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం లో అంగన్వాడీ డిమాండ్ లు తప్పక పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ విధులు సచివాలయ ఉద్యోగులచే చేయించడం సిగ్గు చేటన్నారు. రేపు మునిసిపాలిటీ వర్కర్లు నిరసన చేస్తే సచివాలయ ఉద్యోగుల దగ్గర డ్రైనేజ్ కాలువలు కడిగిస్తారా అని ఎద్దేవా చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు పూర్తి మద్దతు జనసేన నుంచి ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, పట్టణ ఉపాధ్యక్షులు తోట గణేష్, ఐటీ కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్ రెడ్డి, పేట చిరంజీవి , పేట చంద్ర శేఖర్, నితీష్ కుమార్ , చిట్టెటి వినోద్ , ముదుసు గణేష్, లక్ష్మి , కవిత, రాజ్యలక్ష్మి, రాజేష్, సురేష్ , గురవయ్య, జనసైనికులు దినేష్, హేమంత్ , మహేష్, వెంకటరమణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐటియుసి తిరుపతి జిల్లా

ప్రధమ మహాసభలను జయప్రదం చేయండి

----- కాళహస్తిని ముస్తాబు చేసేందుకు సన్నద్ధమవుతున్న ఏఐటియుసి నాయకులు -----

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి జిల్లాలో ప్రధమ మహాసభల జయప్రదం కోసం ఇప్పటికే విధిగా ఏఐటియుసి శ్రేణులు కరపత్రాల ద్వారా విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా సభలు సమావేశాలు పెట్టి యావత్తు కార్మిక వర్గాన్ని 17వ తేదీన జరిగే భారీ బహిరంగ సభకు సన్నద్ధం చేస్తున్నారు అందులో భాగంగా తిరుపతిలో ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో అలంకరణకు కావలసిన సామగ్రిని ఏఐటిసి శ్రేణులు సిద్ధం చేస్తున్నారు ఈ కార్యక్రమాన్ని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ నగర ప్రధాన కార్యదర్శి ఎన్ డి రవిలు పర్యవేక్షణ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ఆఫీస్ బేరర్స్ శివకుమార్ చంద్రశేఖర్ రెడ్డి బలరాం ఏపీ బాల మహేంద్ర. పూర్ణచంద్ర. సురేష్. వెంకటేష్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ సలహా మండలి సమావేశం

విశాలాంధ్ర - పాలసముద్రం: మండల కేంద్రంలో శుక్రవారం నాడు జిల్లా సలహా మండలి సమావేశం నిర్వహించారు ఇందులో భాగంగా ఎంపీ రెడ్డప్ప మాట్లాడుతూ రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని అలాంటి రైతులను మనం కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని వారికి ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించి వారి అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అఈ కార్యక్రమంలో జెసి శ్రీనివాసులు జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు జెడి మురళీకృష్ణ జిల్లా అధికారులు ఎంపీపీ శ్యామల శివ ప్రకాష్ రాజు జడ్పిటిసి అన్బలగన్ మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చౌగోని మాధురికి డాక్టరేట్ ప్రధానం

విశాలాంధ్ర-తిరుపతి : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర పరిశోధక విద్యార్థిని చౌగోని మాధురికి డాక్టరేట్ ప్రధానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మాదే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. రసాయనశాస్త్ర విభాగపు ఆచార్యులు జి.మాధవి పర్యవేక్షణలో "డిజైన్ సింథసిస్ అండ్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ నానో స్ట్రక్చర్ మెటీరియల్స్ యాస్ ఎలక్ట్రో కెమికల్ సెన్సార్ ఫర్ ద ఎనాలసిస్ ఆఫ్ బయో మోలిక్యుల్స్ అండ్ డ్రగ్స్ " అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని వర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. ఇందుకుగాను ఆమెకు రసాయన శాస్త్ర విభాగంలో డాక్టరేట్ డిగ్రీని ప్రధానం చేసినట్టు తెలిపారు. సి.మాధురి పలు జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పాల్గొని అనేక పరిశోధన పత్రాలను సమర్పించారు. ఈమె పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్ లలో అనేక పరిశోధనా పత్రాలను ప్రచురించారు. మాధురికి డాక్టరేట్ డిగ్రీ రావడం పట్ల రసాయన శాస్త్ర విభాగపు ఆచార్యులు, అధ్యాపకులు, పరిశోధక మిత్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు అభినందనలు తెలిపారు.

విద్యార్థులకు ఎయిడ్స్ పై అవగాహన ఎంతో అవసరం

విశాలాంధ్ర - కార్వేటినగరం: కౌమారదశ విద్యార్థినీ, విద్యార్థులకు ఎయిడ్స్ పట్ల అవగాహ ఎంతో అవసరమని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం జిల్లా విద్యాశిక్షణ సంస్థ(డైట్)లో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులకు ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించడంతో పాటు, బాధ్యతాయుతమైన ప్రవర్తన అభివృద్ధి చెసుకునే విధంగా జీవన నైపుణ్యాలలో శిక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. 2030 సంవత్సరంలోపల దేశంలో ఎయిడ్స్ వ్యాధి కొత్త కేసులు నమోదు కాకుండా ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని 136 పాఠశాలలకు చెందిన సైన్సు ఉపాధ్యాయులకు రెండు రోజుల పాటు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఎయిడ్స్ నియంత్రణ ప్రతిజ్ఞను చేయించారు. అదే విధంగా ఈ నెల 19వ తేదిన ఆయా పాఠశాలల్లో విద్యార్థులకు శిక్షణ కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైట్ ఛాత్రోపాధ్యాయులు, డైట్ అధ్యాపకులు, చిత్తూరు ఉమ్మడి జిల్లా ఉపాధ్యాయులు పలువురు పాల్గొన్నారు.

గెలిపించండి... అభివృద్ధి చేసి చూపిస్తా

- శ్రీనగర్ కాలనీ వాసులకు ఇంటి పట్టాలు అందించే బాధ్యత నాది
- హకాలనీ సమస్యలను గెలిచిన ఆరు నెలల్లో పరిష్కరిస్తా
- చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి నియోజకవర్గ ప్రజలం దరికి అండగా ఉంటానని ఎవరూ అధైర్యపడొద్దని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. గురువారం తిరుపతి రూరల్ మండలం, గాంధీపురం, శ్రీనగర్ కాలనీ ఓం శక్తి గుడి నుండి మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని, బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా ప్రజలు పులివర్తి నాని గారికి బ్రహ్మరథం పట్టారు. ఫించన్లు, రేషన్ కార్డు, ఇళ్లు పట్టాల బాధితులు తమ సమస్యలు పులివర్తి నాని దృష్టికి తీసుకొచ్చారు. చిన్న చిన్న కారణాలతో వైసీపీ నాయకులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఫించన్లు రెట్టింపు, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని పులివర్తి నాని గుర్తు చేశారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా చెప్పుకునేందుకు తన ఇంటి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయన్నారు. చంద్రగిరి నియోజకవర్గ సమస్యలపై తనకు సమగ్రమైన అవగాహన ఉందని, తాను గెలిస్తే పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. నీతి, నిజాయితీలకు కట్టుబడి, ప్రజాసమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయడం, ప్రజలకు అండగా నిలవడం నా ముందున్న కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ మండల అధ్యక్షుడు ఈశ్వర్ రెడ్డి,టిడిపి జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన ఆంధ్ర రాష్ట్ర జాతిపిత అమరజీవి పొట్టి శ్రీరాములు 71 వ వర్ధంతిని చిత్తూరులో ఘనంగా నిర్వహించారు. నగరంలోని గంగినేని చెరువు దగ్గర పార్క్ లో ఉన్న స్వర్గీయ పొట్టి శ్రీరాములు విగ్రహానికి, విగ్రహ స్థాపన కమిటీ ఉపాధ్యక్షులు కట్టమంచి బాలకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఆయన సేవలు స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కట్టమంచి బాలకృష్ణారెడ్డి ,ప్రముఖ రచయిత్రి యం.ఆర్ అరుణకుమారి, లైన్స్ క్లబ్ అధ్యక్షులు కె.వి శ్రీధర్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణాలు సైతం లెక్కచేయక దాదాపు 58 రోజులు ఆమరణనిరాహారదీక్షలు చేసి అసువులు బాసిలిఅమరులైన ఆంధ్ర రాష్ట్ర జాతిపిత మనపొట్టి శ్రీరాములు. ఇటు రాష్ట్రానికి అటు గాంధీజీ మార్గంలో నడిచి స్వాతంత్రపోరాటంలో పాల్గొన్న గొప్ప దీక్షా దక్షుడు గా దేశానికి విశిష్ట సేవలు అందించిన గొప్ప వ్యక్తిగా, మానవతావాది గా, సమాజసేవా తత్వరులుగా మహోన్నత వ్యక్తిగా కీర్తి పొందారని పేర్కొన్నారు. వారి సేవలను ఆదర్శంగా, తెలుగు భాషను సజీవంగా ఉంచడానికి నేటి యువత పై ,భవిష్యత్తు తరాలపై గురుత బాధ్యత ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహదేవ నాయుడు. పలువురు కవులు కళాకారులు నగర ప్రముఖులు పాల్గొన్నారు .

విద్యార్థినులకు ఆరోగ్యంపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు స్టెప్ సంస్థ శ్రీకాళహస్తి వారిచే ప్రిన్సిపల్ సుధాకర్ అధ్యక్షతన ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ మేనేజర్ రమేష్ మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులైన హెచ్ఐవి, ఎయిడ్స్, క్షయ క్యాన్సరు, హెపటైటిస్ బి, సి జబ్బులు సంక్రమించు కారణాలు, లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తలు, గురించి వివరించారు. 2017 ఎయిడ్స్ నియంత్రణ నివారణ చట్టం ప్రకారం వ్యాధిగ్రస్తులకు వారి కుటుంబాలకు చట్టం కల్పించబడినటువంటి సౌకర్యాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుధాకర్, మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వారి కుటుంబం పట్ల సానుభూతితో మెలగాలని, వారిని కించపరచరాదని, వారిని కూడా ఈ సమాజంలో మనతో పాటు సమానంగా బ్రతికే స్వేచ్ఛను కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ సిబ్బంది గాయత్రి, సునీత, కళావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన 150గిరిజన కుటుంబాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీలోకి వలసలు పెరుగుతున్నాయి. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ లో శుక్రవారం తిరుపతి పార్లమెంటు ఎస్టీ విభాగం అధ్యక్షులు సుబ్బయ్య, రత్నమ్మ ఆధ్వర్యంలో సుమారు 150 కుటుంబాల గిరిజనులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి వీరికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చంద్రబాబుతోనే రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందనే నమ్మకంతో తెలుగు దేశం పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితా రెడ్డి, పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్,రాష్ట్ర కార్యదర్శి దశరథాచారి, చక్రాల ఉష, కంఠా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా అంతరాయానికి

వినియోగదారులు సహకరించాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలంలోని కల్లూరు, మంగళంపేట ,పులిచెర్ల, ఎల్లంకివారిపల్లె, అశోక్ నగర్, విద్యుత్ సబ్స్టేషన్ ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 8:30 గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్ సరఫరా అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కల్లూరు ట్రాన్స్ కో ఏఈ పురుషోత్తం తెలిపారు. విద్యుత్ సరఫరా లో మరమ్మతులు చేపట్టడానికి నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. వినియోగదారులు విద్యుత్ సరఫరా అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

డిసెంబరు 19న శ్రీవారి ఆలయంలో బ్రేక్ దర్శనాలు రద్దు

- డిసెంబరు 18న సిఫార్సు లేఖలు స్వీకరించబడవు

విశాలాంధ్ర– తిరుమల కల్చరల్: తిరుమల శ్రీవారి ఆలయంలో డిసెంబరు 23 నుండి 2024 జనవరి 1వ తేదీ వరకు వైకుంఠ ద్వార దర్శనాన్ని పురస్కరించుకుని డిసెంబరు 19వ తేదీన మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా డిసెంబరు 19న బ్రేక్ దర్శనాలను టీటీడీ రద్దు చేసింది. ఈ కారణంగా డిసెంబరు 18న సోమవారం సిఫారసు లేఖలు స్వీకరించబడవు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని కోరడమైనది.

బీజేపీతోనే పేదలకు ఉజ్వల భవిత

-రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

విశాలాంధ్ర-తొట్టంబేడు: భారతీయ జనతా పార్టీతోనే పేదలకు ఉజ్వల భవిత లభిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ చెప్పారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తొట్టంబేడు మండలం గుండేలిగుంటలో శుక్రవారం 'వికసిత్ భారత్ సంకల్ప యాత్ర' నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోలా ఆనంద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ... పేదల జీవితాల్లో వెలుగు నింపడానికి కేంద్రంలో నరేంద్రమోదీ ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు. ఈ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఉజ్వల పథకం కింద గ్యాస్ కనెక్షన్లు, రేషన్ బియ్యం, హెల్త్ కార్డ్స్ కేంద్రం ఇస్తోందన్నారు. ఇవి సక్రమంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఆయన సూచించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ కుమార్ లబ్ధిదారులు తరుపున ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కో-కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సూరిపాకుల సుబ్రమణ్యం, జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ర రెడ్డి, కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేదం కృష్ణయ్య, ఇన్చార్జి కుప్ప ప్రసాద్, కోట వెంకటేష్, రాజనాల, పంచాయతీ కార్యదర్శి కె. ఆనంద్ బాబు, మండల, సచివాలయం అధికారులు పాల్గొన్నారు.

సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహాలకు దరఖాస్తుల ఆహ్వానం

విశాలాంధ్ర - చిత్తూరు : జగనన్న సివిల్ సర్వీసెస్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు నగదు ప్రోత్సాహాలను అందించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చిత్తూరు జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.మెయిన్స్ లోఅర్హత సాధించిన అభ్యర్థులకు రూ.50,000 , ప్రిలిమినరీ లో అర్హత సాధించిన అభ్యర్థులకు 100000 చొప్పున ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. సామాజి కంగా, విద్యాపరంగా ఆర్థికంగా బలహీనమైన వెనుకబడిన వర్గాల అభ్యర్థులకు ప్రభుత్వం 'జగనన్న సివిల్ సర్వీ సెస్ ప్రోత్సాహకం' అనే కొత్త పథకాన్ని ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇందుకు అర్హులైన అభ్యర్థులు ఈనెల 19 తేదీలోగా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

అంగన్వాడీ సమ్మెకు ఏఐటియుసి మద్దతు

నగరి ఐసిడిఎస్ కార్యాలయం నుండి ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీ

విశాలాంధ్ర - తిరుపతి : అంగన్వాడి వాళ్ల సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం అంగన్వాడీలకు వ్యతిరేకంగా అంగన్వాడీ సెంటర్లను బలవంతంగా తలుపులు పగలగొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను మానుకోవాలి.ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య డిమాండ్.ఈ సందర్భంగా అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకులు దనకోటి మునెమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా జనరల్ సెక్రెటరీ కోదండయ్య ముఖ్యఅ తిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈరోజు తమ న్యాయమైనా అంటే సమస్యలు పరిష్కారానికి జీతాలు పెంచాలని కోరి అంగన్వాడి వాళ్ళు రోటేకితే అధికారంలో ఉన్న ప్రజాప్రతినిధులు అంగన్వాడీ వాళ్లను మహిళలు మహిళలని చూడకుండా చులకనగా బలిసి సమ్మెకు పోయి రోడ్లో కూర్చుంటున్నారని చెప్పడాన్ని తీవ్రంగా ఏఐటియుసి ఖండిస్తుమన్నారు. సమ్మెను చర్చల ద్వారా పరిష్కరించాల్సిన ప్రభుత్వం ఈరోజు అంగనవాడి వాళ్ళు కు వ్యతిరేకంగా సచివాలయ ఉద్యోగస్తులను వాలంటీర్లను రెచ్చగొట్టడానికి తీవ్రంగా ఖండిస్తున్నాము. నగిరి పురవీధుల్లో ర్యాలీగా పోయి నగర్ ఆర్డీవో గార్లకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. . ఈ కార్యక్రమంలో వాళ్ళకి మద్దతుగా యుటిఎఫ్ జిల్లా నాయకులు మునిరత్నం గారు, సిఐటియు ఎ ఐ టి యు సి,యూనియన్ నాయకురాలు విజయ ధనకోటి వరలక్ష్మి మునెమ్మ పంజా వర్ణం కస్తూరి విజయ ,శాంతి భవాని,శోభ ,శైలజ, లక్ష్మి,షీలా , ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మురళి శేఖర్ ఏసు తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ జిల్లా తిరుపతి ప్రథమ మహాసభలను జయప్రదం చేయండి (ఫోటో 3)

టాటా ఏసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

కార్మికులను పోరాటాలకు సిద్ధం చేయండి ఎన్.డి.రవి

విశాలాంధ్ర - తిరుపతి : ఏఐటియుసి తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు 17, 18 ,19 తేదీల్లో మూడు రోజులపాటు శ్రీకాళహస్తిలో మహేష్ కళ్యాణ మండపం నందు జరగనున్నాయి.ఈ మహాసభలలో టాటా ఏసీ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించడం జరుగుతుందని ప్రధానంగా ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు సాధించడం కోసం ఈ చలానాల రద్దు చేయడం కోసం ఇంకా కార్మికులు ఎదుర్కొంటున్న డ్రైవింగ్ లైసెన్సులు టోల్ ప్లాజా ఇన్సూరెన్స్ లలో రాయితీలు తదితర అంశాలను ఈ మహాసభలో చర్చించి కొన్ని తీర్మానాలు చేయడం జరుగుతుందని ఆ తీర్మానాల అమలు కోసం రానున్న కాలంలో పెద్ద ఎత్తున జిల్లా వ్యాప్త ఉద్యమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని అందులో పెద్ద ఎత్తున టాటా ఏసీ కార్మికులు ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులు పాల్గొనాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో శివయ్య శీను గణపతి తదితరులు పాల్గొన్నారు.

మహిళా పాడి రైతుల సంక్షేమమే శ్రీజ ధ్యేయం

విశాలాంధ్ర - రామచంద్రాపురం : భారతదేశంలోనే మహిళా పాడి రైతుల ఆధ్వర్యంలో నడిచే ఏకైక సంస్థ శ్రీజ పాల ఉత్పత్తుల సంస్థని పిఐబి నిరంజన్ అన్నారు. మండలంలోని రాయలచెరువు గ్రామంలో శుక్రవారం శ్రీజ పాల ఉత్పత్తిదారుల మహిళ సంఘాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీజా సమస్త పాల ఉత్పత్తిదారులకు మెరుగైన సేవలు అందిస్తూ గరిష్టంగా అందజేస్తున్నామని పేర్కొన్నారు, ఏరియా అసిస్టెంట్ మేనేజర్ నల్లప్పరెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తిదారులకు బోనస్ డివిడెంట్ తో పాటు శ్రీజ సంస్థ ద్వారా పశుదానాను రాయితీతో అందజేస్తున్నామని తెలియజేశారు. పశువుల గర్భధారణకు గోకుల్ మిషన్ ఆధ్వర్యంలో ఇంజక్షన్లను కేవలం 200 రూపాయలకే శ్రీజ సంస్థ అందజేస్తున్నదని తెలిపారు. పాడి రైతులకు తమ సంస్థ ద్వారా బ్యాంకు బ్యాంకు సహకారంతో పాడి పశువుల కొనుగోలుకు రుణాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శ్రీజ మహిళా పాల ఉత్పత్తిదారుల సంస్థలో తమిళనాడు కర్ణాటక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో 7 లక్షల మంది మహిళలు సభ్యులుగా ఉన్న ఏకైక సంస్థనని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు శ్రీరాములు, సుబ్రమణ్యం, మహిళలు పాడి రైతులు పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో బీజేపీ కేంద్ర కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారతీయ జనతా పార్టీ కేంద్ర కార్యాలయాన్ని శ్రీకాళహస్తి పట్టణంలోని పీవీరోడ్డులో అగ్నిమాపక శాఖ కార్యాలయ సమీపంలో శుక్రవారం ప్రారంభిం చారు. బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి కోలా ఆనంద కుమార్ ఆధ్వర్యంలో ఈ కేంద్ర కార్యాలయం ప్రారంభమైంది. శుభ ముహూర్తంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఈ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. అంతకుమునుపు కోలా ఆనంద్ కుమార్, ఆయన సతీమణి కోలా విశాల గోపూజ చేశారు. అనంతరం కోలా ఆనంద్ మీడియాతో మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండాలనే ప్రధాన ఆశయంతో నూతన కార్యాలయం ప్రారంభిస్తున్నామన్నారు. ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కండ్రిగ ఉమ, మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, చాగణం శైలజ, గరికపాటి రమేష్ బాబు, జీవీ అమరనాథ్, భరత్ నాయుడు, కుప్పా ప్రసాద్, సొట్టా సుకుమార్, ఢిల్లీ, అయ్యప్ప తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ జడ్పీ సీఈవో

విశాలాంధ్ర - పెద్దపంజాణి : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయాన్ని శుక్రవారం చిత్తూరు జిల్లా జడ్పీ సీఈవో ప్రభాకర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు అనంతరం ఎంపీడీవో కార్యాలయం సందర్శించి పలు రికార్డులు రిజిస్టర్లు ను పరిశీలించి ఇటీవల ప్రమాదవశాత్తు కూలిపోయిన మండల ప్రజా పరిషత్తు ప్రాంగణం ప్రహరీ గోడను పరిశీలించి ప్రమాదం జరిగిన కారణాలను తెలుసుకొన్నారు కూలిపోయిన ప్రహరీ గోడను త్వరితగతిన నిర్మించుటకు తగు చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓ ను సంబంధిత అధికారులను ఆదేశించిన జడ్పీ సీఈఓ శ్రీ. పి. ప్రభాకర రెడ్డి గారు ఆదేశించారు వీరితో పాటు పెద్ద పంజాని ఎంపిడిఓ శ్రీ.అబ్దుల్ రహీం ఏవో భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

అట్టహాసంగా వైకాపా ఆత్మీయసమావేశం

విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణపరిధిలో ఓ ప్రైవేటు కన్వెన్షన్ హాల్ నందు, శుక్రవారం సులూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య అధ్యక్షతన నియోజకవర్గస్థాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం అట్టహాసంగా నిర్వహించారు. సంజీవయ్యకు టికెట్ ఇవ్వకూడదంటూ ఆయన వ్యతిరేకవర్గం గురువారం ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. సులూరుపేట నియోజకవర్గం కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులలో అధికభాగం సంజీవయ్యకే జై కొట్టడం విశేషం. ఈసమావేశంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామకుమార్ రెడ్డి మాట్లాడుతూ, గురువారం వ్యతిరేకవర్గం నిర్వహించిన సమావేశం, ప్రస్తుతం కొనసాగుతున్న ఈ ఆత్మీయ సమావేశం రెండు పార్టీకి చెందిన వ్యక్తులే నిర్వహించారని అన్నారు. ఈ రెండు సమావేశాలు ఎడమ కుడి చేతులుగా ఆయన పోల్చుతూ, ఈ రెండు చేతులతో బలంగా తెలుగుదేశం పార్టీని భూస్థాపితం చేయడానికి ఉపయోగించాలని కోరారు.ఆయన సంభాషణలో నర్మగర్భంగా మాట్లాడుతూ సంజీవయ్యకే టికెట్ అని తేల్చి చెప్పారు. ఎన్డిసిసిబి డైరెక్టర్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ, అందరం కష్టపడి సంజీవయ్యను భారీ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. వైకాపా సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ, తొలి విడత 4000 లోపు మెజారిటీతో సంజీవయ్యను గెలిపిస్తే, రెండో దప 62 వేల ఓట్ల పైచిలుకతో రాష్ట్రంలోనే మూడవ మెజారిటీగా సంజీవయ్యను గెలిపించామని తెలిపారు. మూడోదప రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి తరువాత అత్యధిక మెజారిటీతో సంజీవయ్యను గెలిపించి అసెంబ్లీకి పంపాలని కార్యకర్తల హర్షధ్వానాల మధ్య కార్యకర్తలను కోరారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలో ఉన్న ఆరు మండలాల మండల అధ్యక్షులు, జడ్పీటీసీ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, వందలాది మంది పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై సమరశంఖం పూరించండి: ఏఐటీయూసీ

తిరుపతి జిల్లా మహాసభలను జయప్రదం చేయండి
మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి
పుట్టా మహేంద్ర పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి : ఏఐటీయూసీ తిరుపతి జిల్లా ప్రథమ మహాసభలు ఈనెల 17, 18, 19 తేదీల్లో మూడు రోజులపాటు కాళహస్తి పట్టణంలో జరుగుతున్నాయని ఈ మహాసభల సందర్భంగా ఆదివారం పెద్ద ఎత్తున భారీ బహిరంగ సభను నిర్వహించడం జరుగుతుందని ఈ బహిరంగ సభకు పెద్ద ఎత్తున జిల్లాలోని మెడికల్ కాంటాక్ట్ కార్మికులుకదలి రావాలి అని ఆయన పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో గల పారిశుద్ధ కార్మికులు సెక్యూరిటీ గార్డులు మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకత్వంతో కలిసి ఆయన కరపత్రాలను విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18, 19 తేదీల్లో జరిగే ప్రతినిధుల సభలో జిల్లాలో మెడికల్ కాంటాక్ట్ కార్మికులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన చర్చించి పలు తీర్మానాలు చేయబోతున్నామని మహాసభల అనంతరం పెద్ద ఎత్తున పోరాటాలకు సన్నద్ధం కావాలని అందుకు మెడికల్ కాంటాక్ట్ కార్మికులు పోరాటాలకు సన్నద్ధం కావాలి అని వారు పిలుపునిచ్చారు ఇంకా ఈ కార్యక్రమంలో కిషోర్ ,సునీల్, పురుషోత్తం, రూపాదేవి, మీనా. సులోచన,ముద్దుకృష్ణ,మరియుయూనియన్నాయకులుపాల్గొన్నారు.

మండలంలోని సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర -సదుం : సదుం మండలంలో ఈ నెల 12 వ తేదీన మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పర్యటన రోజున వచ్చిన వినతులు, గ్రామ స్థాయిలో అవసరమైన సౌకర్యాల కోసం సర్పంచ్లు, ఎంపీటీసీలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించడం జరిగింది. కార్యక్రమంలో జడ్పీటీసీ సోమశేఖర్ రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప, మంత్రి వర్యుల వ్యక్తిగత సహాయకులు మురళీ కృష్ణా రెడ్డి, ఎంపీడీఓ వరప్రసాద్, సింగిల్ విండో అధ్యక్షులు తిమ్మారెడ్డి, మండల అధికారులు, వైసీపీ మండలాధ్యక్షులు రెడ్డెప్ప రెడ్డి, జేసీఎస్ మండల ఇంచార్జి ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు.

అయోధ్యలోని రామ మందిరం నిర్మాణానికి అక్షింతలు

విశాలాంధ్ర - గుడిపాల : నేడు గుడిపాల మండల కేంద్రం, వసంతాపురం గ్రామము వినాయక మందిరము నందు విశ్వహిందూ పరిషత్ నాయకులు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ ప్రతిని ధులకు , హిందూ బంధువు లకు దశాబ్దాల కల ప్రపంచ చరిత్రలోనే చిరస్థాయిగా నిలిచే అయోధ్య శ్రీ రామచంద్రమూర్తి దేవాలయం కు సంబం ధించిన విశేష పూజలు అందుకుని వచ్చిన పవిత్రమైన అక్షింతలను అందిచారు , అందులో భాగంగా మండలంలోని అన్ని పంచాయ తీలకు చెందిన విశ్వహిందూ పరిషత్ నాయకులు అక్షింతలను అందుకుని ఆయా పంచాయతీల వారీగా గ్రామంలో గల దేవస్థానా లలో పెట్టి జనవరి 5 వరకు విశేష పూజలు పూజలు అందించి తిరిగి ఆ అక్షింతలను అయోధ్య రామ మందిరం నకు పంపాలని విశ్వ హిందూ పరిషత్ నాయకులు తెలిపారు.

రాహుకాల అభిషేకానికి విశేష స్పందన

విశాలాంధ్ర - చౌడేపల్లి :శక్తి స్వరూపిణి బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం రాహుకాల అభిషేకానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది ఉదయాన్నే వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అభిషేకం అలంకరణ గావించారు రాహుకాల సమయంలో ప్రత్యేకించి దంపతుల నడుమ అమ్మవారిని అభిషేకించారు గతంలో ఎన్నడూ లేనివిధంగా రాహుకాల అభిషేకా నికి దంపతుల నుంచి విశేష స్పందన లభించింది తర్వాత పుష్కరిణి వద్ద శుక్రవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఆలయ చైర్మన్ నాగరాజ రెడ్డి ఈవో చంద్రమౌళిలు భక్తులకు దగ్గరుండి భోజనాన్ని వడ్డించారు అన్నదాన కార్యక్రమానికి భక్తులు విరివిగా విరాళాలు అందించాలని ఆలయ చైర్మన్ నాగరాజరెడ్డి కోరారు అక్కడ ఉన్న శుద్ధ జల యంత్రాలను ఆయన పరిశీలించి అన్నదాన శిబిరం వద్ద వాటర్ కూలర్ ను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో ఆలయ అధికార అర్చక సిబ్బంది పాల్గొన్నారు

డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో

అంగన్వాడీలకు సంఘీభావం

- భోజన ఏర్పాటు చేసిన టిడిపి

విశాలాంధ్ర - కార్వేటినగరం : గంగాధర్ నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా అంగన్వాడిలు నిరావధిక సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ అంగన్వాడీలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. నెలకు 26 వేలు వేతనం చెల్లించాలని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన కోరికలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీలకు తాము అండగా ఉంటామన్నారు. సర్వీస్ అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని కార్వేటినగరం శ్రీ రంగరాజపురం వెదురుకుప్పం మండలాల నుండి దాదాపుగా 350 మందికిపైగా డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనార్దన్ రాజు, నాగేశ్వర్ రాజు, చెంగలరాయల్ యాదవ్, రాజేంద్ర రెడ్డి,మురళీకృష్ణ, నిధి,తిరుమల నాద్,రవి యాదవ్,దాము, సోమశేఖర్ యాదవ్, రాజా కేశవులు,బిగల రమేష్, సోము అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అసెంబ్లీలో చర్చించి మీ ఉద్యోగాలు నెలల జీతాలు సక్రమంగా చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడి మండల కార్యదర్శి మమత, రాధమ్మ,ఉమా, వల్లి,నాగమ్మ, మూడు మందరాలకు చెందిన అంగన్వాడి వర్కర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మాధవ మహేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జనసేన పార్టీ నాయకులు మాధవ మహేష్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. జనసేన పార్టీ నాయకుడు శ్రీకాళహస్తిలో పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న మాధవ మహేష్ జన్మదిన వేడుకలు జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి కొట్టే సాయి ఆధ్వర్యంలో వేడుకగా జరిగాయి. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి లోని కె3 షాప్ దగ్గర పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కుమార్, చిరంజీవి, జానిభాషా, ఢిల్లీబాబు, నారాయణ, చైతన్య, శివ, నవీన్ లు పాల్గొన్నారు.

గ్రామీణ తఫాల ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించండి

- తఫాల ఉద్యోగుల నిరవధిక సమ్మెలో ఏఐజిడిఎస్ఈయు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : గ్రామీణ తపాల ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని ఏఐజిడిఎస్ఈయు నాయకులు డిమాండ్ చేసారు. తపాల ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12 నుంచి తిరుపతి హెడ్ పోస్టాఫీసు వద్ద నిరవధిక సమ్మె జరిగిన సంగతి తెలిసిందే. శుక్రవారం తపాల ఉద్యోగులకు మాజీ ఎంపీ డాక్టర్ చింతా మోహన్ మద్దతు తెలిపారు. సమ్మెలో భాగంగా స్థానిక పోస్టాఫీసు నుండి అంబేద్కర్ విగ్రహం, రైల్వే స్టేషన్, నాలుగు కాళ్ళ మండపం మీదుగా మున్సిపల్ కార్యాలయం, గంగమ్మ గుడి మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా -ఎనియుజిడిఎస్ ఫైనాన్షియల్ సెక్రటరీ ఎం, మురళి మాట్లాడుతూ గ్రామీణ తఫాల ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఆలిండియా లెవల్ లో 94శాతం మంది ఉద్యోగుల సమ్మెలో పాల్గొంటున్నారు. కేంద్రం జీవో నెంబర్ 8 అమలు చేస్తూ ఉద్యోగులను బెదిరింపులు చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తపాల ఉద్యోగుల సమ్మెను నీరుగార్చు ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. తిరుపతి డివిజన్ ఏఐజిడిఎస్యు కార్యదర్శి రాచపాళ్యం పద్మనాభరెడ్డి మాట్లాడుతూ పని భారం తగ్గించాలని, 12,24, 36 అదనపు సర్వీస్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని కోరారు. కుటుంబ సభ్యులతో సహ వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. కమలేష్ చంద్ర కమిటీ సిఫారస్సు అమలు చేయాలన్నారు. 7వ వేతన కమిటీలో అమలు కానీ అన్ని హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. తిరుపతి డివిజన్, పుత్తూరు, శ్రీకాళహస్తి, పీలేరు సబ్ డివిజన్ బ్రాంచ్‌ల ప్రతినిధులు మంగళవారం నిరవధిక సమ్మెలో పాల్గొన్నారు.

డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు సంఘీబావం

విశాలాంధ్ర - కార్వేటినగరం : గంగాధర్ నెల్లూరు టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా అంగన్వాడిలు నిరావధిక సమ్మెకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ థామస్ మాట్లాడుతూ అంగన్వాడీలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. గతంలో జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు. నెలకు 26 వేలు వేతనం చెల్లించాలని, అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ప్రభుత్వం అంగన్వాడీల న్యాయమైన కోరికలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కార్యకర్తలు, వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అంగన్వాడీలకు తాము అండగా ఉంటామన్నారు. సర్వీస్ అంగన్వాడి ప్రాజెక్టు పరిధిలోని కార్వేటినగరం శ్రీ రంగరాజపురం వెదురుకుప్పం మండలాల నుండి దాదాపుగా 350 మందికిపైగా డాక్టర్ థామస్ ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనార్ధన్ రాజు, నాగేశ్వర్ రాజు, చెంగలరాయల్ యాదవ్, రాజేంద్ర రెడ్డి,మురలీకృష్ణ, నిధి,తిరుమల నాద్,రవి యాదవ్,దాము, సోమశేఖర్ యాదవ్,రాజా కేశవులు,బిగల రమేష్, సోము అదేవిధంగా అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అసెంబ్లీలో చర్చించి మీ ఉద్యోగాలు నెలల జీతాలు సక్రమంగా చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడి మండల కార్యదర్శి మమత, రాధమ్మ,ఉమా, వల్లి,నాగమ్మ, మూడు మందరాలకు చెందిన అంగన్వాడి వర్కర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

2024 ఎన్నికల్లో నానిని గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తారు

విశాలాంధ్ర - చంద్రగిరి: పతి పులివర్తినాని గెలుపు కోసం సతి పులివర్తి సుధారెడ్డి విస్తృతక ప్రచారం చేస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలందరికి అండగా ఉంటామని ఎవరూ అధైర్యపడొద్దని తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షుడు, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శుక్రవారం చంద్రగిరి పట్టణంలోని అక్కగార్ల కాలనీ బీడీ కాలనీ వికలాంగుల కాలనీ జోగల కాలనీలలో బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో ఆమె విస్తృతంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు, కార్యకర్తలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. అడుగడుగునా కాలనీ ప్రజలు పులివర్తి సుధారెడ్డి కి మంగళ హారతులతో బ్రహ్మరథం పట్టారు. ఫించన్లు, రేషన్ కార్డు, ఇళ్లు పట్టాల బాధితులు తమ సమస్యలు పులివర్తి సుధారెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. చిన్న చిన్న కారణాలతో వైసీపీ నాయకులు అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై చిత్తశుద్ధితో పనిచేయడం, ప్రజలకు అండగా నిలవడం నాని ముందున్న కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పల్లినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, బాపనపట్టు అమ్ములు, సక్కూరి ధనంజయ రెడ్డి, రాజుల గారి వినోద్ రెడ్డి, అనిల్ రెడ్డి, గురుమూర్తి రెడ్డి, సింగు సుధా, ఎల్లప్ప రెడ్డి, మోహన్ రెడ్డి (బుజ్జి) సుబ్బమ్మ, నాయుడమ్మ, వరలక్ష్మి, సుమతి, గురవారెడ్డి, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, పాల్గొన్నారు.

భూ పరిహారం కోసం రిలే నిరాహార దీక్ష , రాస్తారోకో

విశాలాంధ్ర -వరదయ్యపాలెం: వరదయ్యపాలెం మండలంలో రాచెర్ల గ్రామానికి చెందిన 75 మంది రైతులకు ప్రభుత్వం ద్వారా,ఓ పరిశ్రమకు భూములు ఇచ్చినప్పటికీ,ఇప్పటివరకు పరిహారం అందని బాధితుల పరిహారం కోసం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ యస్ సి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైసీపీ రాష్ట్ర యస్ సి సెల్ కార్యదర్శి బందిల బాలయ్య అధ్యక్షతన రిలే నిరాహార దీక్ష చేపట్టారు. గత 5సంవత్సరాలుగా తమకు పరిహారం ఇవ్వకపోవడం దారుణమని,ఈనెల చివరి 30తారీకు లోపల పరిహారం ఇవ్వకపోతే,నియోజకవర్గం కేంద్రమైన సత్యవేడు నడిబొడ్డులో గాంధీ బొమ్మ వద్ద పెద్ద ఎత్తున కార్యక్రమం చేపడుతామని బాలయ్య,అధికారులను హెచ్చరించారు. అంతే గాక రాచర్ల ఆర్‌బికే వైస్ చైర్మన్ భూషణం మాట్లాడుతు వైఎస్సార్సీపీ ప్రభుత్వపెద్దలు,యస్సి,యస్టీ లను చులకన భావంతో చూస్తూ,మాకు రావలసిన పరిహారాన్ని నాన్చుడు ధోరణితో వ్యవహరిస్తున్నారని,మాలాంటి పేద వారి కడుపు కొడుతున్నారని వాపోయారు. చిన్న పాండురు పంచాయతి,వికేఆర్వై కాలనికి చెందిన గంగమ్మ యస్టీ కులాల మైన మమ్ములను చిన్న చూపు ధోరణితో చూస్తున్నారని,ఇంత వరకు మాకు పరిహారం రాకుండా మమ్ములను తిప్పని చోటు అంటూ లేకుండా తిప్పుతున్నారని ఆవేదన చెందారు. ఇటీవల మా తండ్రికి బాగ లేక ఆసుపత్రి ఖర్చులకు చూపించు కొనే స్థోమత లేక పరిహారం వస్తుందని ఎదురు చూశాను, కానీ ఆయన చనిపోయాడు,ఇప్పుడు ప్రస్తుతం తన భర్త నడుము నొప్పులతో బాధ పడుతూ మంచం మీద వున్నారని ఇప్పటి కైన ప్రభుత్వ అధికారులు మా ప్రాణాలతో చెలగాటం ఆడకుండా మాకు పరిహరం ఇవ్వాలని ఆమె కోరారు వరదయ్యపాలెం బిసత్యవేడు రహదారి మార్గాన భారీగా నిలిచిపోయిన వాహనాలు విషయం తెలుసుకున్న స్థానిక ఎస్ ఐ నాగార్జునరెడ్డి సంఘటన స్థలానికి,ఏఎస్ఐ షణ్ముగం ను పంపించి అక్కడ సమస్యను పరిష్కారించాలని తెలపడంతో, ఆయన సంఘటన స్థలానికి చేరుకుని అక్కడ బాలయ్య తో మాట్లాడారు. బాలయ్య ససేమిర అనడంతో తహశీల్దార్ గౌరీ శంకర్ తో చరవాణిలో మాట్లాడించడంతో ఈ నెల ఆఖరు లోపు పరిష్కరిస్తామని చెప్పడంతో, దీక్ష విరమింపజెసి,ట్రాఫిక్ పునరుద్ధరించారు. ఈ కార్యక్రమంలో మునస్వామి,రెడ్డి ప్రసాద్, చెంగయ్య,చంద్రయ్య, తొండ సురేష్,జేమ్స్,మహిళలు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై జగన్ నిరంకుశ వైఖరి నశించాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: అంగన్వాడీలపై జగన్ నిరంకుశ వైఖరి నశించాలని పలువురు అన్నారు. న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన సమ్మె శుక్రవారం నాటికి నాలుగవ రోజుకు చేరింది. ఇందులో భాగంగా అంగన్వాడీ కార్యకర్తలు శ్రీకాళహస్తి వీధుల్లో ప్రదర్శన నిర్వహించారు. అయితే ప్రదర్శను అనుమతి లేదంటూ అడ్డుకోవడానికి పోలీసులు ప్రయత్నించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలకు, పోలీసులకు మధ్య పెద్ద ఎత్తున వాగ్వాదం చోటు చేసుకుంది. పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా అంగన్వాడీ కార్యకర్తలు నినాదాలు చేశారు. పోలీసులు అడ్డుకుంటున్నప్పటికీ అంగన్వాడీ కార్యకర్తలు ప్రదర్శనతో ముందుకు వెళ్లారు. ఈ ప్రదర్శనకు తెలుగుదేశం, జనసేన పార్టీల నేతలు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాదయాత్ర, ఓదార్పు యాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి నాడు అనేక హామీలు ఇచ్చారన్నారు. అన్నదమ్ముడు అని చెప్పి పచ్చి దగా చేశారన్నారు. అధికారంలోకి వచ్చాక అంగన్వాడీలను రోడ్డు పాలు చేశాడని విమర్శించారు. మహిళలు తలచుకుంటే గద్దె దింపే వరకు మొండిగా పోరాడుతారని హెచ్చరించారు. ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీలను గాలికొదిలేశారన్నారు. సమస్యలు పరిష్కరించమంటే వేధింపులకు గురించేయటం ఎంతవరకు న్యాయమని వారు ప్రశ్నించారు. తమ సమస్యలు పరిష్కరించకుంటే వచ్చే ఎన్నికల్లో జగన్‌కు తగిన గుణపాఠం చెబుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దివంగత మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి, చక్రాల ఉష, అంగన్వాడీ యూనియన్ నేతలు గుడ్లూరు భారతి తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే పేదల భవిష్యత్తుకు భరోసా

-టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు

విశాలాంధ్ర-తొట్టంబేడు: నారా చంద్రబాబు నాయుడుతోనే పేదల భవిష్యత్తుకు భరోసా అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతినాయుడు అన్నారు. తొట్టంబేడు మండలం కనపర్తిలో శుక్రవారం ఆయన 'బాబు ష్యూరిటీ... భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. స్థానికులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. గాలి చలపతినాయుడు ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్న బాధలు ప్రజలు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా గాలి చలపతినాయుడు మాట్లాడుతూ... జగన్ పాలనలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెంచడంతో సామాన్యుల బతుకు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. మహిళలపై నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం నేత వెంకటసుబ్బయ్య, బూత్ కన్వీనరు చలపతి, బత్తెమ్మ, మాజీ సర్పంచ్ వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మదర్ థెరిసాలో జాతీయ సదస్సు

విశాలాంధ్ర - గంగవరం : మండలంలోని మదర్ థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో ఇందన పొదుపు పై జాతీయ సదస్సు జరిగింది. తమిళనాడు కు చెందిన యూనిక్ కళాశాలకు చెందిన సురేంద్ర విద్యార్థులకు పలు విషయాలు వివరించారు. ఇందన పొదుపు ఇంజనీరింగ్ విద్యార్థుల పాత్ర అనేవిషయాలు పై అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం రవీంద్రబాబు, రాజేంద్రరెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి హామీలను నెరవేర్చాలి

-నగరి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మెరుపుల మహేష్

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : అంగన్వాడీలకు తెలంగాణ రాష్ట్రం కన్నా వెయ్యి రూపాయలు జీతం ఎక్కువ ఇస్తానని నమ్మబలికి వారితో, వారి కుటుంబాలతో ఓట్లేయించుకున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వారితో కనీసం ముఖాముఖి చర్చలకు కూడా ఆహ్వానించకుండా. వారి సమస్యలను నెరవేర్చకుండా. వారిని, వారి కుటుంబాలని సమ్మెలు చేసే స్థితికి తీసుకురావడం శోచనీయమన్నారు.వారిని వెంటనే చర్చలకు ఆహ్వానించి, వారి న్యాయసమ్మతమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేసారు.వారి పోరాటానికి జనసేన అండగా ఉంటుందని సంఘీభావాన్ని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ లీడర్ గోపి రాయల్, ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రోగ్రాం కమిటీ కార్యదర్శి కటికం నాగార్జున, నగరి మండల అధ్యక్షుడు దేవ,ఐటీ ప్రెసిడెంట్ శానంపూరి అశోక్, పుత్తూరు మండల ప్రధానకార్యదర్శులు కమతం చైతన్య సాగర్,జితేంద్ర, శ్రీరామ్ గోపి, గోవింద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేశవులు, సీపీఎం పట్టణ కార్యదర్శి వెంకటేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు ప్రభుత్వంలో చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి

విశాలాంధ్ర - చంద్రగిరి: గడప గడపలో ఆత్మీయత ఆనందం వెల్లివిరిసింది. జగనన్న ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రతి గడపలో సంతోషాన్ని నింపడంతో పల్లె జనం జగనన్నకు జేజేలు పలుకుతున్నారు. చంద్రగిరి మండలం కల్ రోడ్డు పల్లి పంచాయతీ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని శుక్రవారం చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి నిర్వహించారు. గ్రామ శివార్లలో పూల వర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతి గడపలో ఆత్మీయతను పంచుతూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన మేలును గుర్తు చేసుకున్నారు. గ్రామంలో తలెత్తిన సమస్యలు ఆయన దృష్టికి తెచ్చిన మహిళల ఎదుటనే సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేయడంతో చేసిన మేలు మరవబోమని తప్పక గెలిపిస్తామని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి నగరపాలక సంస్థలో

పొట్టి శ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర - తిరుపతి : ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగం మనందరికి ఆదర్శనీయమని తిరుపతి నగరపాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత అన్నారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలతో అలంకరించి, టెంకాయలు కొట్టి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత మాట్లాడుతూ ప్రత్యేక ఆంధ్రరాష్ట్రం కావలనే లక్ష్యంతో ఆమరణ నిరాహర ధీక్షకు పూనుకొని, తన ప్రాణాలను పణంగా పెట్టిన పొట్టి శ్రీరాములును తెలుగు జాతి ఎన్నటికి మరవదన్నారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, ఎంఈ వెంకట్రా మిరెడ్డి, ఆర్వోలు కె.ఎల్.వర్మ, సేతుమాధవ్, సెక్రటరీ రాధిక, ఆరోగ్యా ధికారి డాక్టర్ అన్వేష్ రెడ్డి, ఫైర్ అధికారి శ్రీనివాసరావు, వెటర్నరీ ఆఫీ సర్ డాక్టర్ నాగేంద్రరెడ్డి, డిఈ విజయకుమార్ రెడ్డి, మెనేజర్ చిట్టి బాబు, సూపర్డెంట్లు,ఆర్.ఐలు,సిబ్బంది పాల్గొని నివాళులు అర్పించారు.

అమరజీవి పొట్టి శ్రీరాములు వారి జీవితం

ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం ఆదర్శనీయం

: స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు

విశాలాంధ్ర - తిరుపతి : అమరజీవి పొట్టి శ్రీరాములు వారి జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకం ఆదర్శనీయం అని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నందు అమరజీవి పొట్టి శ్రీరాములు వారి వర్ధంతిని పురస్కరించుకొని బీసీ సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లీగల్ సెల్ వారు హాజరై పొట్టి శ్రీరాములు వారి పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మాట్లాడుతూ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు త్యాగఫలమే మన తెలుగు రాష్ట్రం అని, ఆయన జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శనీయం, స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ అధికారి భాస్కర్ రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, కలెక్టరేట్ ఏఓ జయరాములు, బిసి సంక్షేమ శాఖ అధికారులు చంద్ర శేఖర్, జ్యోత్స్న, బిసి హాస్టల్ వెల్ఫేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ఫోర్సులో పొట్టిశ్రీరాములు వర్ధంతి

విశాలాంధ్ర-తిరుపతి : ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్సు కార్యా లయంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా ఎస్పీ చక్రవర్తి పుష్పాంజలి ఘటిం చారు. ఆయనతో పాటు ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డి, సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ రఫీ, ఆర్ఎస్ఐలు పొట్టిశ్రీరాములు చిత్ర పటానికి అంజలి ఘటించారు. ఎస్పీ చక్రవర్తి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం ఆత్మార్పణ చేసుకున్న విషయాన్ని విశదీకరించారు. సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకుని భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం పాటుపడ్డారని గుర్తు చేశారు. ఆయన ఆత్మార్పణంతోనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.

స్విమ్స్ లో 59 మంది రెగ్యులర్ డాక్టర్స్ నియామకం

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) నందు 15. 12.2023 వ తేది శుక్రవారం ఉదయం 10 గం.లకు స్విమ్స్ డైరెక్టర్ 59 మంది డాక్టర్లకు రెగ్యులర్ నియామక ఉత్తర్వులు అందజేసినట్లు స్విమ్స్ రిజిస్ట్రార్ డా.అపర్ణ బిట్లా తెలియజేశారు. టిటిడి వారి ఆదేశాల మేరకు స్విమ్స్ హాస్పిటల్ నందు డాక్టర్ల నియామకానికి ఇటీవల నోటిఫికేషన్ ఇవ్వడం జరిగింది. ఇందులో భాగంగా డిసెంబర్ 11,12,13 తేదీలలో సెలక్షన్ కమిటి ద్వారా నిర్వహించిన ఇంటర్వ్యూల లో 59 మందిని అర్హతల, అనుభవం ఆధారంగా ఎంపిక చేశారు. వారిని శాశ్వత ప్రతిపాదికన నియామకాలు చేశారు. అందులో ప్రొఫెసర్ పోస్టు -01, అసోసియేట్ ప్రొఫెసర్లు-09, అసిస్టెంట్ ప్రొఫెసర్లు- 49 మంది ఎంపిక కాగా వారికి నియామక పత్రాలను సిమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ , డీన్ డా.అలాడి మోహన్, రిజిస్ట్రార్ డా.అపర్ణ బిట్లా అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ డిప్యూటి డైరెక్టర్ (పి.ఎం) ప్రసన్న లక్ష్మి అసిస్టెంట్ డైరెక్టర్ ఆనంద్ బాబు ఎస్టాబ్లిష్మెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టిడిఆర్, గిఫ్ట్ డిడ్ వివరాలు క్రమపద్దతిలో తీసుకురండి: కమిషనర్

విశాలాంధ్ర- తిరుపతి : తిరుపతి నగరంలో ఏర్పాటు చేసిన, చేస్తున్న మాస్టర్ ప్లాన్ రోడ్ల కోసం జారీ చేసిన టిడిఆర్ (ట్రాన్సఫరబల్ డెవెలప్మెంట్ రైట్స్) బాండ్ల వివరాలు, అదేవిధంగా స్థల యజమానులు వ్రాసిచ్చిన గిఫ్ట్ డిడ్ ల వివరాలను ఓక క్రమ పద్దతిలో తయారు చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఆదేశాలు జారీ చేసారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కార్యాల యంలో శుక్రవారం టిడిఆర్ స్క్రూటిని కమిటి సమావేశం కమిటి అధ్యక్షులు తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా హరిత ఐఏఎస్ మాట్లాడుతూ 175 ఫైల్స్ కు సంబంధించిన గిఫ్ట్ డిడ్ వివరాలను ఓక క్రమపద్దతిలో తీసుకురావాలని, ప్రభు త్వం జారీ చేసిన ఎస్.ఓ.పి పద్దతిన పెట్టనందున, కమిటి సభ్యుల తీర్మానం ప్రకారం మరో పది రోజుల్లోపు గిఫ్ట్ డిడ్ ఫైల్స్ ఓక క్రమపద్దతిలో తీసుకు రావాలని టిడిఆర్ స్క్రూ టిని కమిటి కన్వీనర్ అయిన తిరుపతి నగరపాలక సంస్థ డిప్యూటీ సిటి ప్లానర్ శ్రీనివాసులుకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఈ సమావేశంలో స్క్రూటిని కమిటి సభ్యులు రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ సంజీవ కుమారన్, తిరుపతి అర్బన్ తాసీల్దార్ వెంకటరమణ, డిప్యూటీ కమిషనర్ చంద్ర మౌళీశ్వర్ రెడ్డి, తిరుపతి సబ్ రిజిస్ట్రార్ సినీయర్ సహాయకులు జనార్ధన్, కమల్ నాథ్, తుడా ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు రెడ్డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ సిటీ ప్లానర్ శ్రీనివాసులు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ బాలసుబ్రమణ్యం, సర్వేయర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అడవికే ప్రహరీ

విచ్చలవిడిగా అడవి కబ్జా - పట్టించుకోని అటవీ అధికారులు

విశాలాంధ్ర - రామచంద్రాపురం : మండలంలోని పివిపురం పంచాయతీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో ఉన్న ఓ ప్రయివేట్ కళ్యాణ మంటపం ఎదురుగా అటవీ భూమిని ఓ ప్రజా ప్రతినిధి వివరాల్లోకి వెళితే తిరుపతి పచ్చికాపల్లం జాతీయ రహదారి కి ఆనుకుని ఉన్న అడవికే ప్రహరీ గోడ కట్టి బోరు వేసిన ఘనత పివి పురం ప్రజాప్రతినిధి (సర్పంచ్) టెండూల్కర్ అక్రమంగా అడవి భూమిని ఆక్రమించుకున్నా అటవీ అధికారులు పట్టించు కోకపోవడంపై మండలంలోని ప్రజలు సర్వత్రా చర్చనీయాంశం అయ్యింది. స్థానిక సర్పంచ్ పంచాయతీ లోని గ్రామాల్లో నీరు, వీధి లైట్లు, మరుగు కాలువలు,రోడ్లు సమస్యల్ని గాలికొదిలేసి పంచాయతీలో ఆనుకుని ఉన్న అడవిని ఆక్రమించి పంచాయతీ నిధులను తమ స్వంత వ్యాపారులు చేసుకుంటూ ప్రజలను ఇబ్బందికి గురిచేస్తున్నారు గ్రామానికి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకపోవడం చర్చనీయాంశం మారింది.

రైతుభేరిని అడ్డుకోవడం పిరికిపంద చర్య

హౌస్ అరెస్టు చేయడం అధికారాన్ని దుర్వినియోగం చేయడమే : మీడియా సమావేశంలో బీసీవై పార్టీ అధినేత రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర పుంగనూరు: నియోజవర్గ పరిధిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల రైతుబెరీ కార్యక్రమాన్ని శుక్రవారం రోజున సదుం మండలంలో నిర్వహించడానికి భారత చైతన్య యువజన పార్టీ అధినేత బి రామచంద్ర యాదవ్ ఏర్పాట్లు చేసుకోవడంతో రైతు బేరీకి అనుమతులు లేవంటూ పలమనేర్ డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పుంగునూరు ఎస్సై సుకు మార్ పార్టీ అధ్యక్షులు బి రామచంద్ర యాదవ్ కు నోటీసులు అందించి ఏటు వంటి సభలు నిర్వహించరాదని ఆయనను పోలీసులు వందలాది మంది వచ్చి తన ఇంటి ముందర ఉంటూ హౌస్ అరెస్టు చేయడం జరిగింది దీనిపై బీసీవై పార్టీ అధ్యక్షులు బి.రామచంద్ర యాదవ్ మీడియా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుంగునూరు ఏమన్నా వేరే దేశంలో ఏమైనా ఉందా ఒక పార్టీ తరఫున సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి రాజ్యాంగం హక్కులు కల్పించినప్పటికీ రాజ్యాంగ హక్కులను కాలు రాస్తూ పలమనేర్ డి.ఎస్.పి సుధాకర్ రెడ్డి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజ్యాంగ ప్రకారం పని చేస్తున్నారన్నారు మేము సమావేశం నిర్వహించు కోవడానికి ఈనెల నాలుగవ తేదీనే అనుమతులు కోసం డీఎస్పీని కలవగ అనుమతులు ఇస్తామని ఈనెల 12 13 వరకు ఎటువంటి అనుమతులు ఇవ్వలేదన్నారు దానితో మా పార్టీ నాయకులు కార్యకర్తలు సభ నిర్వహించుకోవడానికి రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హైకోర్టుకు అనుమతులు కావాలని కోరగా హైకోర్టు జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డికి అనుమతులు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చినప్పటికీ హైకోర్టు ఆదేశాలను ఉల్లంఘిస్తూ మమ్మల్ని అడ్డుకోవడం జరిగిందన్నారు అంతేగాక మా కుటుంబ సభ్యులు గుడికి వెళుతుంటే ఇంటిలోకి రాకుండా అడ్డుకోవడం జరిగిందని అదే రీతిలో నా దగ్గర ఉన్న వ్యక్తిగత సిబ్బందికి భోజనం వస్తుంటే వాటిని కూడా అడ్డుకోవడం జరిగిదన్నారు రాష్ట్రంలో ఒక నియంతన పాలన లాగా పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి రాజ్యాంగం లాగా పోలీసులు పని చేస్తున్నారని విమర్శించారు రాష్ట్ర వ్యాప్తంగా వస్తున్న రైతన్నలను రానివ్వకుండా జిల్లా నలమూలల పోలీసులు చెక్పోస్టులు ఏర్పాటు చేసి రైతన్నలను అడ్డుకోవడం జరిగిందని రైతుపై వైయస్సార్ పార్టీ ప్రభుత్వం వివక్ష చూపడం జరుగుతున్నది అన్నారు గత ఏడాది డిసెంబర్ రైతు భేరి నిర్వహించాలని ఏర్పాట్లు చేయగా ఇలాగే అడ్డుకొని అదే రోజు రాత్రి మా ఇంటి పై దాడి చేసి భయంకరమైన వాతావరణాన్ని సృష్టించి నాపై హత్యాయత్నం చేయడం జరిగిందన్నారు మంత్రి పెద్దిరెడ్డి పిరికిపంద చర్యలకు పాల్పడి అధికారాన్ని వాడుకుని నన్ను ఇబ్బంది పెట్టడం జరుగుతున్నది అన్నారు వార్డు నెంబర్ గా కూడా నేను గెలవలేదని మాట్లాడే వైసిపి నేతలు నాకెందుకు భయపడి సభలు అడ్డుకుం టున్నారో వైసిపి నేతలు చెప్పాలన్నారు ఇకనైనా రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దుర్మార్గాలను ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు వీరుడు సూర్యుడు జిల్లాకు పెద్ద మనిషి అని చెప్పుకునే మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నాకెందుకు భయపడుతున్నారు చెప్పాలన్నారు. కార్యక్రమానికి గంట ముందు నోటీస్ ఇచ్చి సభ ఆపాలంటే ఆపే ప్రసక్తే లేదని సభ జరిపి తీరుతానని హెచ్చరించారు రైతన్నలపై ప్రతాపం చూపుతూ అక్కడక్కడ పోలీసులు రైతులను అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు ఇది ఎంతవరకు తగునని పోలీసులును నిలదీయడం జరిగింది అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని కోరారు అంతేగాక మొన్నటి రోజున సోమలాలో రైతు బెరిగురించి మా నాయకులు మహిళా కార్యకర్తలు ప్రచారం చేస్తుంటే వైసీపీ గూండాలు మాపై దాడి చేస్తే మేము పోలీసులకు ఫిర్యాదు చేస్తే మా నాయకులను మహిళ కార్యకర్తలను సోమల పోలీసులు అరెస్ట్ చేసి అర్ధరాత్రి 12 గంటల వరకు మహిళలని చూడకుండా పోలీస్ స్టేషన్లో బంధించడం జరిగిందన్నారు మహిళలను ఎలాంటి ఎఫ్ ఆర్ లేకుండా అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్లో పెట్టే చట్టం ఏమైనా ఉందా అని పోలీసులను అడగడం జరిగింది ఏదేమైనా మూడు నెలల తర్వాత వైయస్సార్ పార్టీ ప్రభుత్వానికి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి ప్రజలు చమర గీతం పాడడం తప్పదన్నారు రాబోయే 2024 ఎన్నికల్లో పుంగనూరులో గెలిచి పెద్దిరెడ్డి ఆగడాలను దౌర్జన్యాలను దుర్మార్గాలను అడ్డుకోవడం జరుగుతుందని నియోజకవర్గంలో ప్రజలంతా స్వేచ్ఛగా బ్రతికే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.